నేటి దినపత్రిక సూర్య
18వ వసంతంలోకి..
www.suryaa.com
ప్రకాశం | బాపట్ల
గురువారం 3 అక్టోబరు 2024 పేజీలు 8

# సీఎం చంద్రబాబును కలిసిన మాగుంట



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఉండవల్లిలోని ముఖ్యమంత్రి నివాసంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. గృహ, పట్టణ వ్యవహారాల పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ చైర్మన్‌గా నియమించిన సందర్భంగా ముఖ్యమంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# మహాత్ముని స్ఫూర్తితో ప్రకాశం అభివృద్ధికి బాటలు

**గాంధీజీ కలలు సాకారం దిశగా అడుగులు**

**గ్రామాలాభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపీట**

**మర్రిపూడి గ్రామ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత**

**ప్రత్యేక గ్రామ సభలో మంత్రి డా. డోల శ్రీబాల వీరాంజనేయస్వామి**

**గాంధీజీ ఆశయాలను కొనసాగిద్దాం: ఎంపి మాగుంట**

మర్రిపూడి, మేజర్‌న్యూస్: పేదప్రజల సంక్షేమం, గ్రామాల అభివృద్దే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తున్నదని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి పేర్కొన్నారు. సబ్‌కి యోజన సబ్కా వికాస్ కార్యక్రమం కింద బుధవారం ఉదయం మర్రిపూడి గ్రామ పంచాయతీలో జరిగిన ప్రత్యేక గ్రామ సభలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి, జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఆధార్ కేంద్రాన్ని, మెడికల్ క్యాంపును సందర్శించారు. మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మంత్రి స్వామి మాట్లాడుతూ సబ్‌కి యోజన సబ్కా వికాస్ కార్యక్రమం కింద మర్రిపూడి గ్రామ పంచాయతీనీ ఎంపిక చేయడం పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ ఎంపిక వలన మర్రిపూడి గ్రామ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత





ఉంటుందన్నారు. మర్రిపూడి గ్రామ ఎస్సీ కాలనీకి 15 లక్షలు, రాజుపాలెం గంగపాలెంకు రూ 15 లక్షలు సిమెంట్ రోడ్లులు, కాలువల నిర్మాణానికి మంజూరు చేయడం జరిగిందన్నారు. అంతే కాకుండా కొండమీద లక్ష్మీనరసింహం దేవస్థానం సిమెంట్ రోడ్డు నిర్మాణానికి 50 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందన్నారు. త్వరలో పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి 4 నెలల కాలంలోనే కేవలం మర్రిపూడి గ్రామానికి 80 లక్షలు మంజూరు చేయడం పట్ల సంక్షేమం, అభివృద్ధికి కట్టుబడి వున్న ప్రభుత్వమని మంత్రి తెలిపారు. ఈ నియోజకవర్గ పరిధిలో వివిధ అభివృద్ధి పనులకు 18 కోట్ల రూపాయాలు మంజూరు కావడం జరిగిందన్నారు. 75 ఏళ్ల పైబడిన పెద్ద వారందరినీ ఈ కార్యక్రమానికి ఆహ్వానించి ఈ గ్రామ అభివృద్ధికి

మిగతా 3లో

# రాష్ట్ర అభివృద్ధిలో కీలకం కావాలి

**ఆంధ్రప్రదేశ్ మారిటైం బోర్డు చైర్మన్ సత్యకు ఎమ్మెల్యే ఏలూరి సూచన**



ఒంగోలు, మేజర్‌న్యూస్: రాష్ట్ర అభివృద్ధిలో మారిటైం బోర్డు కీలక భూమిక పోషించాలని ఆంధ్రప్రదేశ్ మారిటైం బోర్డు చైర్మన్‌గా నూతనంగా నియమితులైన టీడీపీ యువనేత దామచర్ల సత్యకు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సూచించారు. ఈ మేరకు తాడేపల్లిలో ఎమ్మెల్యే ఏలూరిని దామచర్ల సత్య మర్యాద పూర్వకంగా కలిశారు. దీంతో ఎమ్మెల్యే ఏలూరి సత్యకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోర్టులు, హార్బర్లు అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సాధించాలన్నారు.పోర్టులు, హార్బర్లు సంబంధిత శాఖపై మరింత పట్టు సాధించాలన్నారు. పరిశ్రమలు ఎక్కువగా రాష్టానికి వచ్చేలా కృషి చేయాలన్నారు. రాష్టానికి పెట్టుబడులు తెచ్చి యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపర్చేందుకు కృషి చేయాలని సూచించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలన్నారు. పార్టీలో కష్టపడి పనిచేసిన వారికి గుర్తింపు లభిస్తుందని, దానికి ఉదాహరణ సత్య అన్నారు. పదవికి వన్నె తెచ్చి ఉమ్మడి ప్రకాశం జిల్లా కు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఎమ్మెల్యే ఏలూరి ఆకాంక్షించారు.




8 లో...

# హిందువుల మనోభావాలను గౌరవించాలి

# పారిశుధ్య కార్మికులే నిజమైన హీరోలు

**పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత - గాంధీజీ స్ఫూర్తితో గ్రామాలాభివృద్ధికి పెద్దపీట**


**ఉత్తమ పారిశుద్ధ్య కార్మిక పురస్కారాల ప్రదానోత్సవంలో మంత్రి స్వామి**

**'స్వచ్ఛతా హీ సేవా సెల్ఫీ పాయింట్'లో ఫోటోలు దిగిన మంత్రి, ఎంపి, కలెక్టర్**

**మహాత్మా గాంధీజీ విగ్రహానికి ఘన నివాళులు**

ఒంగోలు, మేజర్‌న్యూస్ : పరిసరాల పరిశుభ్రత కోసం నిరంతరం శ్రమిస్తున్న పారిశుధ్య కార్మికులే సమాజంలో నిజమైన హీరోలు అని రాష్ట్ర సాంఘిక సంక్షేమ, దివ్యాంగులు వయో వృద్ధుల సంక్షేమ, సచివాలయాలు వాలంటీర్ల శాఖ డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి అన్నారు. బుధవారం ఒంగోలు మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించిన ఉత్తమ పారిశుధ్య కార్మిక పురస్కారాల ప్రదానోత్స వంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మేయర్ గంగాడ సుజాత అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసు లురెడ్డి, జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మహాత్మ గాంధీజీ స్ఫూర్తితో స్వచ్ఛమైన గ్రామాలు, పరిసరాలు ఆవిష్కృతమయ్యేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగా పారిశుద్ధ్య కార్మికులు అందిస్తున్న సేవలు అమూల్యమైనవని కొనియాడారు. వరదల సమయంలో విజయవాడ వెళ్లి



పారిశుద్ధ్య కార్మికులు అందించిన సేవలు చిరస్మరణీయమని ప్రశంసించారు. పరిసరాలను శు భ్రంగా ఉంచుకోవలసిన బాధ్యత సమాజంలోని ప్రతి ఒక్కరిపైనా ఉందని ఆయన అన్నారు. ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ అహింసా, స్వచ్ఛత గాంధీజీ చూపిన మార్గాలని అన్నారు. మహాత్ముడు చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడవా లని, జాతిపితను యువత ఆదర్శంగా తీసుకుని ముందడుగు వేయాలని ఆయన పిలుపు నిచ్చారు. జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా

మిగతా 3లో

## జాతిపితకు ఎమ్మెల్యే నరేంద్ర వర్మ నివాళి



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: గాంధీ జయంతి పురస్కరించుకొని బాపట్ల పట్టణం భీమావారిపాలెంలోని మహాత్మ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు. తెదేపా పట్టణ అధ్య క్షులు గొలపల శ్రీనివాసరావు, పురపాలక సంఘం కమిష నర్ నిర్మల్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ చిట్టా ప్రమీల రాణి, గిరిజా రాణి, న్యాయవాది బీమా లీలా కృష్ణ, జట్టా శ్రీనివాసరావు, చేజర్ల సతీష్, చివుకుల దుర్గా ప్రసాద్ శాస్త్రి, బండి శ్రీనివాసరావు, పసుమత్రి యోనా, శీలం శ్రీనివాసరావు, పల్లం సరోజినీ, రమేష్ రెడ్డి, తెలుగుదేశం, జనసేన, బీజేపి, నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ బాటలో యుటిఎఫ్ సత్యాగ్రహ దీక్ష



బాపట్ల, మేజర్‌న్యూస్: మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికై రాష్ట్ర యుటిఎఫ్ సంఘం పిలుపు మేరకు మునిసిపల్ కేంద్రాలలో సత్యాగ్రహ దీక్షలను ప్రారంభించారు. యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు జడ విన య్ కుమార్ జిల్లా ప్రధాన కార్యదర్శి అడుగుల శ్రీనివా సరావు. జడ వినయ్ కుమార్ మాట్లాడుతూ మున్సిపల్ ఉపాధ్యాయుల కు పిఎఫ్ సమస్యను తీర్చాలని, ప్రమో షన్లు ఇవ్వాలని, మున్సిపల్ ఉపాధ్యాయుల బదిలీలు, నాన్ టీచింగ్ సిబ్బందిని నియమించాలని, ప్రాధానోపా ధ్యాయులు కి అర్బన్ ఎంఈఓ గా ప్రమోషన్ ఇవ్వాలని తదితర సమస్యలపై యూటీఎఫ్ సంఘం పోరాటం కొన సాగిస్తుందని తెలిపారు. యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి మద్దాల సురేష్, ఆడిట్ కమిటీ సభ్యులు టి. సుబ్బా రా వు, పురం వెంకట సాంబశివరావు, బొంతగార్ల కోటేశ్వ రావు, వై నారాయణ, బి శ్రీనివాసరావు, పి కృష్ణ నారా యణ, కన్నేటి.ప్రసాద్, ఏ.నాగవర్ధనరావు, మన్నెం సురేష్, మేడ వెంకట శివ సాంబయ్య, షేక్ గన్ సయ్యద్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వరద బాధితులకి అండగా అక్షయ హెల్పింగ్ హాండ్స్



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా వేమూరు నియోజకవర్గం కొల్లూరు కరకట్ట దిగువున నివాసముంటున్న మూడు కుటుంబాలు మొన్న వచ్చిన వరదలు వల్ల నివాసాలను కోల్పోయి ఓ చెట్టు కింద జీవనం సాగిస్తున్నా వారికీ అక్షయ హెల్పింగ్ హాండ్స్ సంస్థ నిర్వహికులు కామిశెట్టి సాయిబాబు వాళ్లకి నిత్యవసర వస్తువులు, కూరగాయలు,బట్టలు,అందచేశారు. మానవత్వంతో ఎవరు అయినా సాయం చెయ్యాలి అనుకునే వారు మమ్మల్ని సంప్రదించవచ్చు అని కామిశెట్టి సాయిబాబు అన్నారు.ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హాండ్స్ సభ్యులు పాల్గొన్నారు.

## గాంధీజీ సేవలను ఆదర్శంగా తీసుకోవాలి




బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం గడియార స్తంభం వద్ద ఉన్న జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి రోటరీ క్లబ్ ఆఫ్ బాపట్ల అధ్యక్షులు కోళ్ళపూడి ఉపేంద్ర గుప్త, కార్యదర్శి వేజండ్ల శ్రీనివాసరావు, రోటరీ సభ్యులు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. సీనియర్ రోటరీ సభ్యులు ఏలూరి హరిబాబు, శంకర్ శెట్టి రమేష్ బాబు, బుర్లె రామ సుబ్బారావు, కొత్త ఆంజనేయ వరప్రసాద్, కొల్లా శ్రీనివాసరావు, సురేష్ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతిపిత మహాత్మా గాంధీ వేడుకలు




బాపట్ల, మేజర్‌న్యూస్: అహింసా వాదంతో భారత జాతికి స్వాతంత్రం తెచ్చి పెట్టిన యుగపురుషుడిగా మహాత్మా గాంధీ చరిత్రలో నిలిచారని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు.స్థానిక కలెక్టరేట్ లోని పి జి ఆర్ ఎస్ సమావేశ మందిరంలో 154వ గాంధీ జయంతి కార్యక్రమం జరిగింది. స్థానికంగా ఏర్పాటు చేసిన గాంధీజీ చిత్రపటానికి జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి పుష్పమాలలతో ఘనంగా నివాళులర్పించారు. నివాళులు అర్పించిన వారిలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా రెవిన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, బాపట్ల ఆర్డిఓ పి గ్లోరియా తదితరులు ఉన్నారు. అనంతరం కలెక్టర్ ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ జాతి ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయులు గాంధీజీ అని కలెక్టర్ తెలిపారు. కుల, వర్ణ బేధాలు లేని గొప్ప వ్యక్తిగా ఎదుగుతూనే, స్వాతంత్ర ఉద్యమానికి కోట్లాది మందిని కదిలించే శక్తిగా మారారని వర్ణించారు. అహింసా వాదంతో గొప్ప ఉద్యమాలు నడిపిన గాంధీజీ ప్రజలందరికీ స్ఫూర్తిగా నిలిచారని జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్ అన్నారు. ఈ కార్యక్రమంలో పౌర సరఫరాల సంస్థ డిఎం చంద్రశేఖర్, కలెక్టరేట్ ఏవో జివి సుబ్బారెడ్డి, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులను సన్మానించుకోవటం సంతోషదాయకం



కర్లపాలెం, మేజర్‌న్యూస్: మహాత్మ గాంధి జయంతి సందర్భంగా కర్లపాలెం మండలం నల్లమోతు వారిపాలెం గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రత్యేకమైన గ్రామ సభలో ఉపసర్పంచ్ ఆశా అశోక్ చక్రవర్తి తో కలిసి పాల్గొని మహాత్ముని చిత్రపటానికి పూలమాలలుతో ఆ సెగ్మెంట్ ఎంపీటీసీ సభ్యులు తాండ్ర సాంబశివరావు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ తాండ్ర మాట్లాడుతూ స్వాతంత్ర్య సమర యోధులలో మహాత్మాగాంధి అగ్రగణ్యుడు అని తెలియజేసి ప్రతి ఒక్కరూ మహాత్మాగాంధీ చూసించిన మార్గంలో నడుచుకుంటూ దేశ అభివృద్ధిలో భాగస్తులు కావాలని కోరారు. ఈ సందర్భంగా గ్రీన్ అంబాసిడర్లను సన్మానించుకోవటం సంతోషదాయకం అని తెలియ జేసి, ఇలాంటి మంచి సాంప్రదాయాన్ని కొనసాగిస్తున్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి ధన్యవాదాలు అభినందనలు తెలియ జేస్తూన్నట్లు ఎంపీటీసీ తాండ్ర తెలియ జేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు మాడా శ్రీనివాసరావు, గరిగంటి శ్రీనివాసరావు, టిడిపి ఇన్చార్జి మునిపల్లె చిన్న , గ్రామస్తులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## మహనీయులకు నివాళులర్పించిన మాజీ సైనిక సంక్షేమ సంఘం



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: భారత దేశానికి స్వాతంత్ర్యం తీసుకురావటానికి మహాత్మ గాంధీ చేసిన కృషి ఎనలేనిది అని కొనియాడారు బాపట్ల జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎంపీటీసీ తాండ్ర సాంబశివరావు.జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా బాపట్ల పట్టణం గడియార స్తంభం సెంటర్లో గల మహాత్మాగాంధీ విగ్రహానికి తాండ్ర ఆధ్వర్యంలో మాజీ సైనికులు పూలమాలలు వేసి ఘనమైన నివాళులర్పించారు. ప్రతి భారతీయుడు ఆ మహనీయులు సూచించిన బాటలోనే నడవాలని విజ్ఞప్తి చేశారు. అంతిమంగా భారత మాతకు జేజేలు పలికారు. అసోసియేషన్ ఉపాధ్యక్షులు పుట్టా ఆది శేష రెడ్డి, ట్రెజరర్ పువ్వాడ యల్లమంద, జాయింట్ సెక్రటరీ ఆసోధి రామకృష్ణ రెడ్డి, ఉమ్మడి గుంటూరు జిల్లా కో ఆర్డినేషన్ కమిటీ అధ్యక్షులు సుంకర శేషగిరి రావు, సీనియర్ మాజీ సైనికులు అబ్దుల్ రజాక్, సిహెచ్ వి కృష్ణా రావు, బక్కా రామకృష్ణ రెడ్డి, డి వెంకటేశ్వర్లు,పి రాధా కృష్ణ మూర్తి, కే.ఆంజనేయులు, జనాబ్ అబ్దుల్ కరిముల్లా, మునిపల్లె శ్రీనివాసరావు, రుక్మధర రావు, బసివి రెడ్డి, కోకి ధర్మా రెడ్డి, శివ కేశవ రెడ్డి, ఊడా నాగరాజు మొదలగు మాజీ సైనికులు పాల్గొన్నారు.

## నిజాంపట్నంలో ఘనంగా జాతిపిత మహాత్మా గాంధీ వేడుకలు



నిజాంపట్నం, మేజర్‌న్యూస్,: జాతిపిత మహాత్మా గాంధీ ఆనాడు స్వతంత్ర ఉద్యమం పోరాటం, సత్యాగ్రహం, శాంతి, అహింస, మార్గంలో చేసిన త్యాగల ఫలితమే మన దేశానికి స్వేచ్ఛ స్వాతంత్రం వచ్చిందని పట్టణ టిడిపి సీనియర్ నాయకులు నాయుడు గోపి పితా సాయిబాబులు అన్నారు. మహాత్మా గాంధీ జయంతి పురస్కరించుకొని పట్టణంలో టిడిపి నాయకుల ఆధ్వర్యంలో బుధవారం గాంధీ జయంతి వేడుకలు మండల కేంద్రమైన నిజాంప ట్నంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు చిప్పల కోటేశ్వరరావు, మోపిదేవి నవీన్, పీతా సోమయ్య, ఆర్యవైశ్యులు నాళం సత్యనారాయణ, నవీన్ పాల్గొన్నారు. అలాగే నిజాంపట్నం తాసిల్దార్ కార్యాలయంలో మహాత్మా గాంధీ వేడుకలు జరుపుకున్నారు. గాంధీ చిత్రపటానికి పూలదండలు వేసి నివాళులర్పించిన డిప్యూటీ తాసిల్దార్ జేమ్స్ పాల్, ఈ కార్యక్రమంలో వీఆర్వోలు ప్రసాద్, స్వామి యేల్, పిచ్చయ్య, దుర్గాప్రసాద్, మెగధర బాబు, వీరాం జనేయులు, మీరా తదితరులు పాల్గొన్నారు.

## అందరి హృదయాల్లో గాంధీజీ చిరస్థాయిగా ఉంటారు



నగరం, మేజర్‌న్యూస్ : దేశ స్వాతంత్ర్యం కోసం శాంతియుత మార్గంలో పోరాడి సాధించిన జాతిపిత మహాత్మా గాంధీ అందరి హృదయాల్లో చిరస్థాయిగా నిలిచి వుంటారని, ఆయన అనుసరించిన మార్గంలో నేటి యువత పయనిస్తూ జాతికి మంచిపేరు తేవాలని పలువురు వక్తలు ఆకాంక్షించారు. గాంధీజీకి పూలమాలలువేసి నివాళులర్పిం చారు. స్థానిక శ్రీ వెలగపూడి రామకృష్ణ స్మారక కళాశాలలో కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ వల్లభనేని బుచ్చయ్య చౌదరి, ప్రొహిబిషన్ & ఎక్సైజ్ స్టేషన్‌లో సిఐ శ్రీరామ్‌ప్ర సాద్‌లు గాంధీ చిత్రపటానికి పూలమాలలువేయగా, ధూళిపూడిలో ఆయన విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. అనంతరం స్థానిక ఆర్యవైశ్య సంఘం జిల్లా ఆర్యవైశ్య సంఘాధ్యక్షుడు తూనుగుంట్ల శ్రీనివాసరావు నేతృత్వంలో సంఘ నాయకులు పెనుగొండ వెంకటకృ ష్ణారావు, జవ్వాది నవీన్‌కుమార్‌లు శాంతి ర్యాలీ నిర్వహించారు.

## బెల్టు షాపుపై దాడి, వ్యక్తి అరెస్ట్

తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన తాళ్లూరు లో బెల్ట్ షాపు నిర్వహిస్తున్నారనే సమాచారం అందుకు న్న స్థానిక ఎస్సై ఎస్.మల్లికార్జున రావు సిబ్బందితో బెల్ట్ షాప్‌పై తనిఖీ నిర్వహించగా 20 మద్యం కోటర్ బాటిళ్లు దొరకడం జరిగింది. బెల్ట్ షాపు నిర్వహిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసి కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ ఎస్.మల్లికార్జున రావు తెలిపారు.



## గాదెకి సంఘీభావం తెలిపిన కారుమూరి



బాపట్ల, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ చేస్తున్న ధర్మదీక్షకు మద్దతుగా ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు మద్దతుగా దీక్ష విరమణ సమయంలో గుంటూరు బృందావన్ గార్డెన్స్ లో గల శ్రీ వెంకటేశ్వర స్వామి గుడి నుంచి నంబూరు గ్రామం నందు గల దశావతారం వెంకటేశ్వర స్వామి గుడి వరకు పాదయాత్రలో పాల్గొన్న బాపట్ల నియోజకవర్గ జనసేన పార్టీ యువ నాయకుడు కారుమూరి ఆంజినేష్ నాయుడు తదితరులు.

## దేవర ప్రభుదాసును సన్మానించిన తిరువీధుల



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన దేవర ప్రభుదాసు ను మర్యాద పూర్వకంగా కలసిన యానాది హక్కుల పోరాట సమితి అధ్యక్షులు, టీడీపీ రాష్ట్ర నాయకులు తిరువీధుల శంకర్ ప్రసాద్, న్యాయవాది తమలపాకుల భాస్కరరావు, పి వెంకటేశ్వర్లు కలిసి మర్యాద పూర్వకంగా కలసి శాలువా, పుష్ప గుచ్చాంతో సన్మానించడం జరిగింది.

## తైక్వాండో పోటీలలో కింగ్స్ వే విద్యార్థుల ప్రతిభ




రేపల్లే, మేజర్‌న్యూస్: తైక్వాండో జిల్లా స్థాయి టోర్నమెంట్ లో కింగ్స్ వే అకాడమీ విద్యార్థులు విశేష ప్రతిభ కనపర్చినట్లు అకాడమీ గ్రాండ్ మాస్టర్ జగన్మోహన్ రావు తెలిపారు. స్థానిక అకాడమీలో బుధవారం మెడల్స్ సాధించిన విద్యా ర్థులను అభినందించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ ఈనెల 1వ తేదీ మంగళవారం తెనాలి ఎన్టీఆర్ ఇండోర్ స్టేడియంలో తైక్వాండో టోర్నమెంటులు నిర్వహించినట్లు చెప్పారు. పోటీలలో పాల్గొన్న కింగ్స్ వే అకాడమీ విద్యార్థులు బాలుర విభాగంలో ఒక సిల్వర్ మెడల్ నాలుగు బ్రాంజ్ మెడల్స్ సాధించారని చెప్పారు. మెడల్స్ సాధించిన వారిలో పి. సాయి రాఘవ సిల్వర్ మెడల్ సాధించగా, సోహన్, చరణ్ గౌడ్, నికిలేశ్ వర్మ, రోషన కుమారులు బ్రాంజ్ మెడల్స్ సాధించినట్లు చెప్పారు. టోర్నమెంట్లో అత్యంత ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయిలో మెడల్స్ సాధించిన అకాడమీ విద్యార్థులను క్రీడాకారులను కోచ్ రవీంద్ర పలువురు క్రీడాకారులు అభినందించారు.

## గాంధీజీ ఆశయాలను కొనసాగిస్తాం: జడ బాలనాగేంద్రం



ఒంగోలు, మేజర్‌న్యూస్ : మహాత్మా గాంధీ ఆశయాలను కొనసాగిస్తామని జనసేన జిల్లా ప్రచార కమిటి కోఆర్డినేటర్ జడ బాల నాగేంద్రం అన్నారు. బుధవారం నగరంలోని ఆయన కార్యాలయం వద్ద గాంధీజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయనతో పాటు రాష్ట్ర అధికార ప్రతినిధి రాయపాటి అరుణ పాల్గొని మహాత్ముని చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం డొక్కా సీతమ్మ అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు. మహాత్మా గాంధీ జీవితం అందర్శనీయం అన్నారు. ఆయన చూపిన మార్గం ఆచరణీయం అన్నారు. తిరుమల లడ్డు కల్తీ దోషులను కఠినంగా శిక్షించాలని, అదే విధంగా పవన్ కల్యాణ్ చేపట్టిన దీక్షకు అందరూ మద్దతు పలికారన్నారు.

## ఘనంగా గాంధీజీ జయంతి వేడుకలు



నంతనూతలపాడు, మేజర్‌న్యూస్: స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపం ప్రాంగణంలో బుధవారం గాంధీజీ 155వ జయంతి వేడుకల్లో భాగంగా గాంధీజీ, పొట్టి శ్రీరాములు విగ్రహాలకు ఆర్యవైశ్య కళ్యాణ మండపం కమిటీ ప్రతినిధులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఆర్యవైశ్య కళ్యాణ మండపం కమిటీ ఆధ్వర్యంలో గాంధీజీ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య కళ్యాణ మండపం అధ్యక్షులు వేమా మల్లేశ్వరరావు, సెక్రెటరీ పబ్లిశెట్టి ఆంజనేయులు, ఉపాధ్యక్షులు శిఖాకొల్లి సత్యనారాయణ, కోశాధికారి వేమా చిన్న వెంకట కృష్ణారావు, కమిటీ సభ్యులు జి.నిరంజన్ బాబు, చలువాది రాము, చిన్ని మధు, చుండూరు సుధాకర్ రావు, వేమూరి వెంకట శేషారావులు, ఆర్యవైశ్య నాయకులు జిఎల్ ప్రసాద్ రావు, శిఖాకొల్లి వెంకటేశ్వర్లు అలియాస్ వెంకన్న, టీ.ఏడుకొండలు, వేమా సుబ్బారావు, కే.కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.





## గ్రామసభల్లో మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

మద్దిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని అన్ని గ్రామాలలో బుధవారం నిర్వహించిన గ్రామసభలలో మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా అన్ని గ్రామాల్లో సంబంధిత శాఖల అధికారులు హాజరయ్యారు. ముందుగా జాతిపిత గాంధీ మహాత్ముని చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. మద్దిపాడు మండల కేంద్రంలో సర్పంచ్ మద్దిరాల వెంకటేశ్వర్ల అధ్యక్షతన జరిగినది. గ్రామసభలో మద్దిపాడు మాజీ ఉపసర్పంచ్ గంగిశెట్టి నరసింహారావు మాట్లాడుతూ గ్రామానికి మౌలిక సదుపాయాలైన త్రాగునీరు,వీధి దీపాలు, పారిశుధ్యంలో నిర్వహణ లోపం లేకుండా చూడాలని సర్పంచ్, కార్యదర్శులను కోరారు. గ్రామంలో పారిశుద్ధ్య కార్మికులను సర్పంచ్,కార్యదర్శులు శాలువలతో సన్మానించారు. గ్రామంలో 2025- 26 ఆర్థిక సంవత్సరంలో చేయాల్సిన ఉపాధి పనుల వివరములు చెప్పాలని సంబంధిత అధికారులను అడిగారు. ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కడియాల రఘుబాబు, తెలుగుదేశం పార్టీ నాయకులు వేల్పుల నాగరాజు, శుద్ధపల్లి నరసింహారావు, విశ్రాంత ఉద్యోగులు, సచివాలయ సిబ్బంది ఫీల్డ్ అసిస్టెంట్ సాయి గ్రామస్తులు పాల్గొన్నారు. పోలీస్ స్టేషన్లో ఎస్.ఐ. శివరామయ్య ఆధ్వర్యంలో జాతిపిత గాంధీ మహాత్మునికి,లాల్ బహుదూర్ శాస్త్రి చిత్రపటాలకి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఎం.పీ.పీ వాకా అరుణాకోటిరెడ్డి ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ,లాల్ బహుదూర్ శాస్త్రి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి జన్మదిన వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల వైసీపీ అధ్యక్షుడు మండవ అప్పారావు మండలంలోని వైసిపి గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీజీకి ఘన నివాళి

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలో బుధవారం యడవల్లి గ్రామానికి చెందిన యశ్వంత్ ఎడ్యుకేషనల్ సొసైటీ గౌరవాధ్యక్షులు డాక్టర్ మొర్రి పిచ్చయ్య 155వ గాంధీ జయంతిని పురస్కరించుకొని గాంధీ బొమ్మ కూడలిలోని మహాత్మా గాంధీజీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. వీరు మాట్లాడుతూ గాంధీజీ పుట్టిన రోజును ఐక్యత సమితి అంతర్జాతీయ అహింసా దినోత్సవంగా 2007లో ప్రకటించిదన్నారు. భారతదేశానికి స్వాతంత్రం తీసుకు రావడానికి గాంధీజీ అహింసా అనే ఆయుధాన్ని బలంగా నమ్మారన్నారు. ఈ కార్యక్రమంలో మానవ స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు, ప్రజాసంకల్పం సభ్యులు, రాచర్ల మండల ఎంఈఓ గిరిధర్ శర్మ తదితరులు పాల్గొన్నారు.



## మహాత్ముని స్ఫూర్తితో
# ప్రకాశం అభివృద్ధికి బాటలు



**మొదటి పేజీ తరువాయి** వారి అనుభవాలను, సలహాలను తీసుకోవడమే ఈ ప్రత్యేక గ్రామ సభ లక్ష్యమని మంత్రి తెలిపారు. నేను 2014-19 టిటిడి ధర్మకర్త సభ్యులుగా ఉన్న సమయంలో 25 లక్షలతో లక్ష్మీ నరసింహ దేవస్థానంలో వివిధ అభివృద్ధి పనులను చేపట్టడం జరిగిందన్నారు. రోడ్డు నిర్మాణానికి సంబంధించి అటవీ శాఖ అనుమతులు కుడా రావడం జరిగిందని మంత్రి తెలిపారు. వెలుగొండ ప్రాజెక్ట్‌ను పూర్తీ చేయవలసిన భాద్యత వుంది, మర్రిపూడి పెద్ద చెరువుతో పాటు, మిగిలిన చెరువులకు నీళ్ళు వచ్చే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. చిన్న చిన్న వాగులపై చెక్ డ్యాంలను నిర్మించి నీటి సంరక్షణకు చర్యలు చేపట్టడం జరుగుతుందని మంత్రి తెలిపారు. అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంతో ఈ గ్రామాన్ని పూర్తీ స్థాయిలో అభివృద్ధి చేయుటకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంత్రి వివరించారు.

### గాంధీజీ త్యాగాలను స్మరించుకుందాం: కలెక్టర్ తమీమ్ అన్సారియా

జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ జాతిపిత మహాత్మాగాంధీజీ జయంతిని పురస్కరించుకొని ఈ రోజు మనం 'స్వచ్ఛ భారత్ దివాస్'గా జరుపుకుంటున్నామన్నారు. మహాత్మాగాంధీ దేశ స్వాతంత్ర్య పోరాటంలో ఆయన చేసిన త్యాగాలను మనమంతా స్మరించుకోవల్సిన అవసరం ఉందన్నారు.

### మహాత్ముని ఆశయాలను కొనసాగిద్దాం: ఎంపి మాగుంట

ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ మహాత్మాగాంధీ స్వాతంత్ర్య సమరంలో అసువులు బాసిన గొప్ప మహనీయులని, వారి జయంతి సందర్భంగా స్వచ్ఛత హీ సేవ కార్యక్రమాన్ని జరుపుకుంటున్నామన్నారు. భారత ప్రధాని, రాష్ట్ర ముఖ్యమంత్రిల ఆలోచించి వయోవృద్దులే దేశానికి అవసరమైన వారని, యువత మంచి ఉత్సాహంగా వుంటారు. ఈ గ్రామానికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు, అభివృద్ధికి నా వంతు కృషి చేస్తానని తెలిపారు.

### ఎస్సీ కాలనీ మహిళలు రూ.55 వేలు విరాళం

ఈ సందర్భంగా కెల్లంపల్లి ఎస్.సి కాలనీకి చెందినా మహిళలు విజయవాడ వరద భాధితుల సహాయార్థం ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్‌కు రూ.55 వేల చెక్కును మంత్రి, కలెక్టర్‌కు అందచేశారు. తొలుత గ్రామానికి చెందిన వృద్దులు రిటైర్డ్ టీచర్ శ్రీలక్ష్మి నరసింహ శాస్త్రి, గ్రామ మాజీ సర్పంచ్ నయోమి, శ్రీ స్వామీ తదితరులు మాట్లాడుతూ గ్రామంలో నెలకొనివున్న సమస్యలు, గ్రామానికి అవసరమైన అభివృద్ధి పనులను వివరాలను మంత్రి, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకొనిరావడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సిఈఓ చిరంజీవి, డీపీఓ ఉషారాణి, డిఆర్డిఎ పిడి వసుంధర, డ్వామా పిడి జోసఫ్ కుమార్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ సురేష్ కుమార్, సాంఘిక సంక్షేమ శాఖ డిడి లక్ష్మా నాయక్, మండల స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికులే నిజమైన హీరోలు

**మొదటి పేజీ తరువాయి** మాట్లాడుతూ పరిసరాల శుభ్రత, వ్యక్తిగత శుభ్రత విషయంలో కేవలం మాటలు మాత్రమే కాకుండా చేతల్లో చూపిన వ్యక్తి గాంధీజీ అని అన్నారు. ఆయన జయంతి సందర్భంగా జిల్లా వ్యాప్తంగా గత 15 రోజులుగా 'స్వచ్ఛత హీ సేవ' పేరుతో పలు కార్యక్రమాలు నిర్వహించామన్నారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు, పీ.పీ.ఈ కిట్లు అందించారు. ఎంపీ సూచన మేరకు కళ్లద్దాలు, టోపీలు కూడా అందిస్తామని అధికారులు ఈ సందర్భంగా ప్రకటించారు. ఉత్తమ సేవలు అందించిన 25 మంది పారిశుధ్య కార్మికులను ఈ సందర్భంగా సత్కరించారు. స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీలలో విజేతలకు కూడా ఈ సందర్భంగా బహుమతులు ప్రదానం చేశారు. తొలుత ఈ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను అతిథులు తిలకించారు. స్వచ్ఛతా హీ సేవా సెల్ఫీ పాయింట్లో ఫోటోలు దిగారు. మహాత్ముని చిత్రపటానికి పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె.వెంకటేశ్వరరావు, ఇతర అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

### మహాత్మునికి ఘన నివాళి

జాతిపిత మహాత్మా గాంధీ 155వ జయంతి సందర్భంగా ఒంగోలు గాంధీ రోడ్‌లోని ఆయన విగ్రహానికి రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి, ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి లక్ష్మానాయక్, ఒంగోలు ఆర్డీఓ సుబ్బారెడ్డి, తహసిల్దార్ వాసు, ఇతర అధికారులు, గోల్డ్ మర్చంట్స్ అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.









# పరిసరాలు పరిశుభ్రత మనందరి బాధ్యత



సింగరాయకొండ, మేజర్‌న్యూస్: మహాత్మా గాంధీ కలలుగన్న స్వచ్ఛ భారతావనిని సాధించేందుకు సమాజంలోని ప్రతి ఒక్కరు కృషి చేయాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి పిలుపునిచ్చారు. బుధవారం మండల పరిధిలోని పాకల బీచ్‌లో నిర్వహించిన స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, పలు కళాశాలల విద్యార్థులతో కలిసి మంత్రి బీచ్‌లోని వ్యర్థాలను తొలగించారు. అనంతరం మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుంటేనే మనం ఆరోగ్యంగా ఉండగలం. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం మనందరి సామాజిక బాధ్యత. ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దేశాన్ని రాష్ట్రాన్ని క్లీన్ అండ్ గ్రీన్ గా మార్చేందుకు కృషి చేస్తున్నారు. టిడిపి హయాంలో సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ ద్వారా చెత్త నుండి సంపద సృష్టించాం. ప్రతి గ్రామంలోనూ డంపింగ్ యార్డులు నిర్మించాం, గ్రామాల్లో పరిశుభ్రత పచ్చదనాన్ని పెంపొందించామన్నారు. మహాత్మా గాంధీ కలలుగన్న స్వచ్ఛభారతావనిని సాధించేందుకు సమాజంలోని ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న గ్రామస్తులు పలు కాలేజీల విద్యార్థులను, తెలుగుదేశం పార్టీ నాయకులను, కార్యకర్తలను మంత్రి అభినందించారు.

# కాలుష్య బీచ్‌లు మానవ ఆరోగ్యానికి హాని కలిగిస్తాయి: కలెక్టర్




బాపట్ల, మేజర్‌న్యూస్: సూర్యలంక బీచ్ ని పరిశుభ్రంగా ఉంచి పర్యాటకులను ఆకర్షించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా సూర్యలంక బీచ్ క్లీనింగ్ కార్యక్రమం బుధవారం జరిగింది. పర్యావరణం పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ సహకరించాలని జిల్లా కలెక్టర్ చెప్పారు.కాలుష్య బీచ్‌లు మానవ ఆరోగ్యానికి హాని కలిగిస్తాయి. చెత్త కాలుష్య కారకాలు నీటిని కలుషితం చేస్తాయి ఈ ప్రాంతాల నుండి సేకరించిన మత్స్య భద్రతను ప్రభావితం చేస్తాయి అని తెలియజేశారు. సముద్ర తీరంలో ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేలా అధికారులు పారిశుధ్యహానికి అధిక ప్రాధాన్యత నివ్వాలన్నారు. ప్లాస్టిక్ నిషేధాన్ని పక్కాగా అమలు చేయాలన్నారు. స్వచ్ఛందంగా ప్లాస్టిక్ వాడకాన్ని ప్రజలు విసర్జించాలన్నారు. బీచ్ లో చేపట్టిన పారిశుద్ధ్య కార్యక్రమాలలో నెహ్రూ యువ కేంద్రం యువత పాల్గొనడం సంతోషాదాయకమన్నారు. భావితరాలకు మంచి పర్యావరణం అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి రవి కుమార్, నెహ్రూ యువ కేంద్రం యువత, పాల్గొన్నారు.

# నేటి నుంచి దేవి శరన్నవరాత్రులు



తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని తూర్పు గంగవరం పంచాయతీ సోమవరపాడు గ్రామంలో ఉన్న జిల్లాలో ప్రసిద్ధిగాంచిన గుంటి గంగాభవాని అమ్మవారి క్షేత్రంలో నేటి నుంచి దేవి శరన్నవరాత్రులు కార్యక్రమాలు జరుగుతాయని ఆలయ అధికారి పి.కార్తీక్ చైర్మన్ కే.గురు బ్రహ్మం తెలిపారు. ఆలయ అధికారి పి.కార్తిక్ మాట్లాడుతూ ప్రతిరోజు ఉదయం 6గం.ల నుండి విశేష పూజ లు, కుంకుమార్చనలు, బిల్వార్చనలు జరుగును. ఉదయం 8గం.ల నుండి రుద్ర, దుర్గా, గణ పతి పూజ జరుగును. మంత్ర పుష్పములు జరుపబడును. ప్రతి ఒక్కరు శ్రీశ్రీశ్రీ గుంటి గంగాభవాని అమ్మవారిని దర్శించుకొని అమ్మవారి ఆశీస్సులను పొందగలరని కోరుచున్నామని అన్నారు.

# కరేడులో 22 గొర్రెలు చోరీ



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని కరేడు గ్రామంలో 22 గొర్రెలు చోరీ జరిగిన సంఘటన మంగళవారం రాత్రి చోటుచేసుకుంది. కరేడులో రోజురోజుకు దొంగతనాలు జోరు పెరిగిపోతుందని మాజీ ఎంపీటీసీ సభ్యుడు మిరియం శ్రీనివాసులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో ఒక ట్రాక్టర్ ట్రక్కు మరో ఆటో ఇటీవల ఆకుతోట సంఘంలో 20 గొర్రెలు చోరీ జరిగిందని, మంగళవారం రాత్రి ముద్దు పోయిన రామయ్య యాదవ్ వ్యక్తి ఇంటి పక్కనే గొర్రెల దొడ్డి ఉంటే అందులో సుమారు 22 గొర్రెలను దొంగలు తీసుకుపోయారని వాటి విలువ సుమారు 3 లక్షల ఉంటుందని శ్రీనివాసులు తెలిపారు. గతంలో పోలీసు వారికి దొంగతనాలపై ఫిర్యాదు చేసిన నేటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఇకనైనా పోలీసు వారు కఠినంగా చోరీలకు పాల్పడుతున్న వ్యక్తులపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని పోలీసు ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేశారు.రాత్రి రామయ్య గొర్రెలను దొంగతనం చేసిన సంఘటనపై వెంటనే కేసు నమోదు చేసి బాధితులకు న్యాయం చేయవలసిందిగా శ్రీని వాసులు పోలీసు వారికి విజ్ఞప్తి చేశారు. గతంలో పంచాయతీ కార్యదర్శికి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయమని కోరగా చేస్తానని చెప్పి కాలయాపన చేశారే తప్ప సీసీ కెమెరాలు ఏర్పాటు చేయకపోవడం వలన దొంగతనాలు యదేచ్ఛగా సాగుతున్నాయని ఇకనైనా పంచాయతీ కార్యదర్శి ప్రత్యేక దృష్టిపెట్టి మేజర్ పంచాయతీ కరేడు గ్రామంలో సీసీ కెమేరాలు ఏర్పాటు చేయాలని కోరారు. పోలీస్ శాఖ కరేడు గ్రామంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని రాత్రులందు చోరీలు అరికట్టే విధంగా చర్యలు తీసుకోవాలని శ్రీనివాసులు తెలిపారు.

# పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత



రేపల్లే, మేజర్‌న్యూస్: పరిసరాలు పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యతని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి సత్య ప్రసాద్ సోదరులు అనగాని శివ ప్రసాద్ అన్నారు పురపాలక సంఘం ఆధ్వర్యంలో పట్టణంలో స్వచ్ఛత హి..సేవా కార్యక్రమం ముగింపు సందర్భంగా స్వచ్ఛత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలు సచివాలయాల వద్ద స్వచ్ఛత సేవా కార్యక్రమాన్ని అనగాని శివప్రసాద్ చేపట్టారు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అప్పుడే అంటూ వ్యాధులు దూరంగా ఉంటాయని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు చెత్తాచెదారం ప్లాస్టిక్ కవర్లు వ్యర్థ పదార్థాలు పరిసరాలలో పడవ వేయ కుండా డస్ట్ బిన్నులలో వేసుకోవాలని సూచించారు రోడ్లపై ఎక్కడపడితే అక్కడ చెత్త చెదారం వేయకుండా ఇతరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందని శివప్రసాద్ అన్నారు ఈ సం దర్భంగా పరిసరాలను పరిశుభ్రం చేశారు సున్నం బీజం గ్ చల్లారు ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ కట్ట మంగ మున్సిపల్ కమిషనర్ సాంబశివరావు శానిటరీ ఇన్స్పెక్టర్ రామచంద్రరావు సచివాలయ ఉద్యోగులు పవన్ కుమార్ సురేంద్ర కుమార్ పలువురు టిడిపి నాయకులు సచివాలయ పారిశుధ్య కార్మికులు సిబ్బంది పాల్గొన్నారు

# గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం



మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా మహాత్మా గాంధీ గ్రామీణ జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా పల్లెలు మంచి భవిష్యత్తుకు లోనవ్వాలని ఆకాంక్షిస్తూ 2025- 26 సం. ప్రతి గ్రామపంచాయతీలో ప్రజల సమక్షంలో గ్రామసభలను నిర్వహించి వారి ఊర్లకు కావలసిన మౌలిక వసతులను గ్రామసభ ద్వారా చర్చించి తీర్మానం చేసి ప్రభుత్వానికి పంపే కార్యక్రమాలను బుధవారం నుండి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా నికరంపల్లి, భూపతి పల్లి గ్రామపంచాయతీలలో మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. స్వచ్ఛ భారత్ మిషన్ పదేళ్లు పూర్తయిన సందర్భంగా ఆయా గ్రామ పంచాయతీలలో పనిచేయు పారిశుధ్య కార్మికులను శాసనసభ్యులు సత్కరించారు. కరోనా సమయంలో ప్రతిరోజు ఈ కార్మికులు స్వచ్ఛతా కార్యక్రమాలలో పాల్గొని ప్రజలకు అంటువ్యాధులు రాకుండా పారిశుద్ధం లోపం జరగకుండా, మన ఆరోగ్యాన్ని కాపాడుతున్న వీరిని వీరి సేవను ప్రతి ఒక్కరూ గుర్తించాలని వీరిని సన్మానించడం, గౌరవించడం మన విధి అని ఎమ్మెల్యే అన్నారు. గాంధీ జయంతి సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలతో నివాళులు అర్పించిన తరువాత గ్రామసభ ప్రారంభించారు. ఈ గ్రామ సభలలో మండల పరిషత్ అభివృద్ధి అధికారిని, డివిజనల్ పంచాయతీ అధికారి వై.భాగ్యవతి, ఏపీవో జీవరత్నం , పంచాయతీ రాజ్ ఏఈ మోహన్ రాజ్, పం చాయతీ కార్యదర్శులు మహేశ్వర్ రెడ్డి, హర్ష కుమార్, ఆర్డబ్ల్యూఎస్ జెఈ నాగరాజు, తదితర మండల స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు మాజీ ఏఎంసీ చైర్మన్ కాకర్ల శ్రీనివాసులు, నికరం పల్లె సర్పంచి గోగిరెడ్డి పార్వతమ్మ, మాజీ సర్పంచ్ సుబ్బారెడ్డి, గోల మారి నాసర రెడ్డి, మార్కాపురం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జవ్వాజీ రామానుజుల రెడ్డి, దూదేకుల కార్పొరేషన్ నాయకులు దూదేకుల మస్తాన్, సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు అందరూ ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికులకు వస్త్రాలు పిపిఇ కిట్టు పంపిణీ



బాపట్ల, మేజర్‌న్యూస్: స్వచ్ఛత హీ సేవ 2024 లో భాగంగా బుధవారం బాపట్ల పురపాలక సంఘ కార్యాలయంలో మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతిని పురస్కరించుకొని పారిశుద్ధ్య కార్మికులకు వస్త్రములు, పి పి.ఇ కిట్ల పంపిణీ చేశారు.బాపట్ల మున్సిపల్ కమిషనర్ వి.నిర్మల్ కుమార్ ఆధ్వర్యంలో కార్యక్రమమునకు ముందుగా పురపాలక సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన చిత్రపటాలకు బాపట్ల జిల్లా కలెక్టర్ మేజిస్ట్రేట్ జె. వెంకట మురళి, బాపట్ల శాసన సభ్యులు నరేంద్ర వర్మ విచ్చేసి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో కలెక్టర్ జే వెంకట మురళి మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికుల పాత్ర పట్టణ పరిశుభ్రత లో ఎంతో ప్రాముఖ్యమైనది అని చెప్పుచు వీధులను కాలువలను శుభ్రపరచుటలో వారి యొక్క శ్రమ ఎనలేనిదని కొనియాడారు, వరద ముంపు సమ యంలో వారి యొక్క శ్రమను చూచి ఎంతో చలించి పోయాను అన్నారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ మాట్లాడుతూ విజయవాడలో ముంపుకు గురైన వార్డులలో ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే నైన తనకు కూడా డ్యూటీ వేసి వరద బాధితులకు సహాయం అందే విషయంలో ఎక్కడా కూడా రాజీ పడేది లేదని నిరూపించారు. కార్మికులకు వస్త్రములు పి. పి. ఇ. కిట్ల పంపిణీ కలెక్టర్, శాసన సభ్యుల చేతుల మీదుగా పంపిణి చేయడం జరిగినది. ఈ కార్యక్రమం లో జిల్లా రెవిన్యూ అధికారి, బాపట్ల పుర పాలక సంఘం ప్రత్యేక అధికారి డిఆర్వో సిహెచ్. సత్తి బాబు, రెవెన్యూ డివిజనల్ అధికారి పి.గ్లోరియా, రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు, ఇతర శాఖల అధికారులు, పురపాలక సంఘ సిబ్బంది, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# ఎంపీటీసీ వెంకటేశ్వర రెడ్డికి బూచేపల్లి పరామర్శ



తాళ్లూరు, మేజర్‌న్యూస్: వైస్ ఎంపీపీ యిడమకంటి వెంకటేశ్వర రెడ్డిని బుధవారం వైకాపా జిల్లా అధ్యక్షులు, దర్శి ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ పరామర్శించారు. తాళ్లూరు, మాజీ సర్పంచ్ యిడమ కంటి పెద్దిరెడ్డిని పరామర్శించారు. మాజీ ఎంపీపీ పోశం మధుసూ దన్ రెడ్డి, జి.మోషే, ఐవి సుబ్బారెడ్డి, జయరాం రెడ్డి, కొండారెడ్డి, గువ్వల శ్రీనివాస్ రెడ్డి, మారం ఇంద్ర సేనా రెడ్డి పాల్గొన్నారు.

## గాంధీజీ జీవిత వ్యాస రచనను ఆవిష్కరించిన కరణం వెంకటేష్

చీరాల, మేజర్‌న్యూస్: గాంధీ జయంతిని పురస్కరించుకొని ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయం పోస్ట్ డాక్టర్ రీచర్చి స్కాలర్ డాక్టర్ పిఆర్‌కె ప్రసాద్ మహాత్మ గాంధీజీ జీవితంపై రాసిన భువిని పావనం చేసిన దివ్య ఆత్మ స్వరూపుడు గాంధీ మహాత్ముడు అనే వ్యాసాన్ని చీరాల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కరణం వెంకటేశ్ బాబు చేతుల మీదగా ఆవిష్కరించారు. అనంతరం గాంధీజీ గొప్పతనం గురించి వెంకటేష్ బాబు వివరించారు. కార్యక్రమంలో తేళ్ల రాంబాబు, ఛైర్మన్ జంజనం శ్రీనివాసరావు, ఎరిపిల్లి రమణ, కౌన్సిలర్లు, రాజకీయ నాయకులు పాల్గొన్నారు.



## అన్నదానాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే సోదరుడు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలలో కీ.శే.తోట లక్ష్మిదేవి జ్ఞాపకార్థంగా వారి కుమారుడు రిపోర్టర్ తోట శ్రీను కుటుంబ సభ్యులు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు ఎమ్మెల్యే సోదరుడు ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. వైద్యశాలలోని పేషంట్స్, ప్రజలు, పట్టణంలోని జీవనజ్యోతి కళా శాల ఎన్‌సిసి విద్యార్థులు పాల్గొన్నారు.

# నూకసానిని సత్కరించిన కావలి జవహర్ భారతి కళాశాల మిత్ర బృందం




ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్‌గా నియమితులైన ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు డాక్టర్ నూకసాని బాలాజీని భారీ గజమాలతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. కావలి జవహర్ భారతి కళాశాల పూర్వ మిత్రులు కెవివి సత్యనారాయణ స్వామి, కావలి జవహర్ భారతి కళాశాల విద్యార్థి యూనియన్ మాజీ అధ్యక్షులు, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ షాహల్ హమీద్, ఎం. వెంకటేశ్వర్లు రిటైర్డ్ ఎంపీడీవో గుడ్లూరు, ఎం. వాసు, ఎం. వెంకటేశ్వర్లు ఒంగోలు, పోలిశెట్టి వెంకట సురేష్ అడ్వకేట్ కావలి, నెల్లూరు జిల్లా మాజీ జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ పెంచల బాబు యాదవ్, రవీంద్రబాబు మాజీ ఎంపీపీ దుత్తలూరు జిల్లాలోని వివిధ నియోజకవర్గాల ప్రజలు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు కలిసి పుష్ప గుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఉమ్మడి ప్రకాశం జిల్లా నుంచి శుభాకాంక్షలు తెలియజేసిన శ్రీ హర్షిని విద్యా సంస్థలు చైర్మన్ గోరంట్ల రవికుమార్, కొండేపి నియోజకవర్గ జరుగుమల్లి మండల పార్టీ అధ్యక్షులు పోకూరి రవీంద్రబాబు, దర్శి నియోజకవర్గం ముండ్లమూరు మండలం నుంచి మండల పార్టీ అధ్యక్షులు కూరపాటి శ్రీనివాసరావు, పసుపుగల్లు మాజీ సర్పంచ్ చింతా పిచ్చిరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి వరగాని పౌల్ చీరాల నియోజకవర్గమునకు చెందిన ఆర్యవైశ్య ప్రముఖులు ఆర్.ఆర్ టెక్స్టైల్ అసోసియేషన్ సభ్యులు సూరత్ సత్యం, కాకపర్తి సుబ్బారావు, ఎం వెంగళరావు, తదితరులు ఉన్నారు.

## సముద్ర తీరంలో నెహ్రూ యువ కేంద్రం స్వచ్ఛతాయి-సేవా



కొత్తపట్నం, మేజర్‌న్యూస్ : సెప్టెంబర్ 17వ తేదీ నుండి అక్టోబర్ రెండవ తేదీ వరకు దేశవ్యాప్తంగా జరుగుతున్న స్వచ్ఛతాయి సేవా కార్యక్రమంలో గాంధీ జయంతి ని పురస్కరించుకొని అక్టోబర్ రెండవ తేదీ ముగింపు కార్యక్రమంలో భాగంగా కొత్తపట్నం పల్లెపాలెం సముద్రతీరంలో స్వచ్ఛత కార్యక్రమం నిర్వహించారు. నెహ్రూ యువ కేంద్రం ఒంగోలు వారు కొత్తపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు 110 మంది, క్విజ్ ఇంజనీరింగ్ కళాశాల ఎన్‌సిసి విద్యార్థులు కలసి పల్లెపాలెం సముద్ర తీరంలో స్వచ్ఛత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సంధర్భంగా నెహ్రూ యువ కేంద్రము యువజన అధికారి కమల్షా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధించి పర్యావరణ పరిరక్షణ దిశగా ప్రతి ఒక్కరూ అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి మొదట మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా ట్రైనింగ్ కమిషనర్ కొణిజేటి వెంకట శేషారావు మాట్లాడారు ఈ కార్యక్రమంలో నెహ్రు యువ కేంద్రం అధికారి కమల్‌షా, భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా ట్రైనింగ్ కమిషనర్ కొణి జేటి వెంకట శేషారావు, జిల్లా కోశాధికారి పి వెంకట్రావు, గైడ్స్ టీచర్ పద్మశ్రీ, స్కౌట్స్ టీచర్ తదితరులు పాల్గొన్నారు.










# గాంధీజీ సేవలు చిరస్మరణీయం

ఒంగోలు, మేజర్‌న్యూస్ : మహాత్మా గాంధీజీ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని జనసేన ఉమ్మడి ప్రకాశం జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్ అన్నారు. గాంధీజీ జయంతి సందర్భంగా ఒంగోలు నగరంలోని బాపూజీ కాంప్లెక్స్ వద్ద మహాత్మా గాంధీ విగ్రహానికి రియాజ్‌తో పాటు రవి శంకర్ గ్రూప్ అధినేత కంది రవిశంకర్ ఘన నివాళులర్పించారు. గాంధీజీ జీవితం ఎందరికో ఆదర్శనీయం అన్నారు. ఆయన ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లీగల్ సెల్ అధ్యక్షులు సుంకర సాయి బాబా, జనసేన పార్టీ సీనియర్ నాయకులు నాగిశెట్టి బ్రహ్మయ్య, ప్రకాశం జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు చిట్టెం ప్రసాద్, ప్రకాశం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శులు చనపతి రాంబాబు, కళ్యాణ్ ముత్యాల, కృష్ణ పెన్నా ప్రాంతీయ కమిటీ సభ్యురాలు బొందిల శ్రీదేవి, ఒంగోలు నగర జనసేన పార్టీ ఉపాధ్యక్షులు పిల్లి రాజేష్, ఒంగోలు నగర జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శులు పల్ల ప్రమీల, ఆర్.కె నాయుడు ముత్యాల, కార్యక్రమల కమిటీ సభ్యులు మేడిశెట్టి సుబ్బారావు, ఒంగోలు నగర జనసేన పార్టీ కార్య దర్శులు గోవింద్ కోమలి, ఆకుపాటి ఉష, మాదాసు సాయి నాయుడు, ఒంగోలు నగర సంయుక్త కార్యదర్శి సుంకర కళ్యాణి, 38వ డివిజన్ అధ్యక్షులు ఆలా నారాయణ, 28వ డివిజన్ అధ్యక్షులు కోట సుధీర్, 2వ డివిజన్ అధ్యక్షులు బ్రహ్మనాయుడు, 9వ డివిజన్ అధ్యక్షులు నరసింహారావు, 10వ డివిజన్ హరీష్, 16వ డివిజన్ అధ్యక్షులు శ్రీహరి, 16వ డివిజన్ ఉపాధ్య క్షులు శ్రీకాంత్ కర్రీ, జనసేన నాయకులు కాసాని వాసు, సాయి, భాను, గణేష్ బెజవాడ, రామకృష్ణ,ప్రిన్స్, క్రాంతి, గంధం నరేష్, తదితరులు పాల్గొన్నారు.

**జిల్లా పోలీసు కార్యాలయంలో...**

భారత స్వాతంత్ర్యోద్యమంలో మహనీయుడు, అహింసావాది, జాతిపిత మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతిల సందర్భంగా బుధవారం ఒంగోలులోని గాంధీరోడ్డు, జిల్లా పోలీసు కార్యాల యంలో ఆ మహనీయుల చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ బాపూజీ జీవితం, ఆయన ఆదర్శాలు సత్యం, అహింస, ధర్మమార్గాలు ప్రతి తరా నికి స్ఫూర్తినిస్తూనే ఉంటాయని, మహాత్ముని బోధన లు, ఆదర్శాలు, జీవిత విలువలను అనుసరిస్తూ శాంతి, సమానత్వం, మతసామరస్యాన్ని పాటిస్తూ ముందుకు సాగాలని, ఆయన కలలు కన్న దేశాన్ని రూపొందిం చడానికి మనమంతా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీలు యస్.వి. శ్రీధర్ రావు, కె. నాగేశ్వరరావు, ఎఆర్ అడిషనల్ ఎస్పీ అశోక్ బాబు, ఎఆర్ డిఎస్పీ చంద్ర శేఖర్, ఎస్బి ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, ఒంగోలు వన్ టౌన్ సీఐ నాగరాజు, ఒంగోలు ట్రాఫిక్ సీఐ పాండు రంగారావు, ఆర్‌ఐలు రమేష్ కృష్ణన్, రమణా రెడ్డి, సీతారామరెడ్డి, ఎస్సైలు, ఆర్ఎస్సైలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.


**జిల్లా జైల్‌లో...**

మహాత్మా గాంధీజీ చూపిన మార్గంలో ప్రతీ ఒక్కరూ నడవాల్సిన అవసరం ఉందని జిల్లా సంయుక్త కలెక్టర్ గోపాలకృష్ణ తెలిపారు. బుధవారం జిల్లా జైల్‌లో 155వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా సంయుక్త కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణ, ప్రిన్సిపల్ సీనియర్ జడ్జీ జీ. దీనా, ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ డా. జీ. దుర్గా దేవి, జిల్లా అడిషనల్ ఎస్పీ బి. శ్రీధర్‌బాబు, ప్రేమణ ఎన్జీవో నుండి సిఈవో నాగలక్ష్మిలు హాజరైయ్యారు. తొలుత కారాగారా పర్యవేక్షణాధికారి వరుణారెడ్డి కారాగారం స్థితిగతులు, దినచర్యల గురించి కారాగారంలో జరుగుతున్న అభివృద్ధి పనుల గురించి వివరించారు. ప్రభుత్వం వారు ఖైదీల కొరకు ఏర్పాటు చేసిన ఉచిత న్యాయ సేవ, విద్యా, వైద్య, సదుపాయాల గురించి వివరించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ ఇక్కడి సదుపాయాలను వినియో గించుకొని తమను తాము మార్చుకొని అభివృద్ధిలోకి రావాలని తెలియజేశారు. అనంతరం కారాగారంలో ఖైదీలకు నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన ఖైదీలకు ముఖ్య అతిథుల వారి చేతులమీదగా బహుమతి ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పేస్ ఎన్ఆర్ ఒలంపియాడ్ స్కూల్ విద్యార్థుల సంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి.

**అద్దంకిలో...**

జాతిపిత మహాత్మాగాంధీ జయంతి వేడుకలు బుధవారం వాడవాడలా జరిగాయి. అద్దంకి పురపాలక సంఘం వద్ద 155 వ జయంతి వేడుకలు కమిషనర్ రవీంద్ర అధ్యక్షతన జరిగాయి. ఈ సందర్భంగా మాట్లాడారు. సాధారణ జీవితం గడిపిన మహాత్మాగాంధీ అందరికీ ఆదర్శప్రాయుడని, మానవసేవే మాధవసేవ గా భావించి మిగిలిన వారికి ఆదర్శంగా నిలిచిన గాంధీమహాత్ముడిని అందరూ గౌరవించాలన్నారు. స్వచ్ఛతాహి సేవ కార్యక్రమాల్లో చురుగ్గా పని చేసిన కార్మికులు బత్తుల శ్రీను, మొండితోక ఏసు, ఇస్తర్ల అంజిబాబు, తెలుగుతోటి శారద,బత్తుల కోటేశ్వరి, నూకతోటి రాఘవమ్మలను సత్కరించారు. కార్యక్రమం లో వైస్ చైర్మన్ దేసు పద్మేష్, కౌన్సిలర్లు మాగులూరి తిరుపతమ్మ, కొమ్మాలపాటి సుధీర్, కొణిజేటి విజయ లక్ష్మి, గుంజి కోటేశ్వరరావు, జబ్బార్, వెంకట సుబ్బా రావు(బాలు), యేజెండ్ల నాగరాజు, తెదేపా నేతలు మాగులూరి గోపాలకృష్ణ, అంకం నాగరాజు తదితరులు పాల్గొన్నారు. అద్దంకి జీవితబీమా కార్యాల యం వద్ద ఉద్యోగులు, సిబ్బంది ఆధ్వర్యంలో, తహసీల్దార్ కార్యాలయం వద్ద ఉపతహసీల్దార్ విజయభాస్కరరెడ్డి నేతృత్వంలో,తిమ్మాయపాలెం జెడ్పీ ఉన్నత పాఠశాల వద్ద ప్రధానోపాధ్యాయులు పెంట్యాల గంగాధర్ ఆధ్వర్యంలో గాంధీజయంతి వేడుకలు జరిగాయి.

**మార్టూరులో...**



ఆ మహనీయుని త్యాగాలు మరువలేనివి అని రోటరీ క్లబ్ అధ్యక్షులు మద్దిమాల కోటేశ్వరరావు అన్నారు. బుధవారం రోటరీ క్లబ్ ఆఫ్ మార్టూరు వారి ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా ఆర్య వైశ్య సంఘం బిల్డింగ్ వద్ద ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. భారతదేశానికి ఆ మహనీయుడు చేసిన సేవలను కొనియాడారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ప్రజా వైద్యశాలలో రోగులకు, ఓపి రోగులకు పండ్లు, మజ్జిగ ప్యాకెట్‌లు, బ్రెడ్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్య క్షులు మద్దుమాల కోటేశ్వరరావు, కార్యదర్శి మాదాల సాంబశివరావు, మాజీ అసిస్టెంట్ గవర్నర్ ఇంటూరి ఆంజనేయులు, మాజీ అధ్యక్షులు రావి అంకమ్మ చౌదరి, షేక్ ఖాజావలి, సభ్యులు మోటుపల్లి అంకయ్య, చింతల సుబ్బారావు, గాలి గంగాధరరావు, బొల్లెపల్లి సత్యనారాయణ, వైద్యశాల సూపరిం టెండెంట్ డాక్టర్ అశోక్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

**గిద్దలూరులో...**

పట్టణంలో జాతిపిత మహాత్మా గాంధీ 155వ జయంతి ఉత్సవాలు ప్రజా సంకల్ప వేదిక రాష్ట్ర అధ్యక్షులు మదిరె రంగ సాయి రెడ్డి ఆదేశాలతో సంస్థ జిల్లా అధ్యక్షులు ఓబిలిబోయిన వెంకటయ్య అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సంస్థ జిల్లా మహిళా అధ్యక్షురాలు అడపాల నాగమణి, సంస్థ జిల్లా మాజీ సైనికులు విభాగం అధ్యక్షులు బట్టబోతుల ఓబులేసు, విశిష్ట అతిథిగా యశ్వంత్ ఎడ్యుకేషన్ సొసైటీ గౌరవాధ్యక్షులు ఎం.పిచ్చయ్య పాల్గొన్నారు. సంస్థ గిద్దలూరు కార్యాలయంలో గాంధీ జయంతి ఉత్సవాలలో భాగంగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. గాంధీ బాటలో అందరూ నడవాల్సిన ఆవశ్యకత ఉందని ప్రముఖులు అభిప్రాయపడ్డారు.

జాతిపిత మహాత్మాగాంధీ జన్మదినం సందర్భంగా గిద్దలూరు పట్టణంలోని సంజీవని వృద్ధాశ్రమంలో వృద్దుల, అనాధల మధ్య కేక్ కోసి వారికి దుప్పట్లు, బ్రేడ్, పళ్ళను పంపిణీ చేసి ఆశ్రమ నిర్వాహకులును ఘనంగా సన్మానించారు. సంస్థ జిల్లా ఉపాధ్యక్షులు కె.కోటి లింగం సొంత నిధులతో వృద్దులకు, అనాధలకు దుప్పట్లు పంపిణీ చేశారు.



## ఎస్బిఎన్ఆర్ఎమ్ పాఠశాలలో దసరా వేడుకలు




కొమరోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన కొమరోలులోని ఎస్బిఎన్ఆర్ఎం ఎయిడెడ్ పాఠశాలలో పాఠశాల కరస్పాండెంట్ నారాయణరెడ్డి ఆధ్వర్యంలో ముందస్తు దసరా వేడుకలను విద్యార్థులతో కలిసి బుధవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ శరన్నవరాత్రుల ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు వివరించడం జరిగింది. అనంతరం విద్యార్థులు దసరా ప్రాముఖ్యతను వివరిస్తూ వేసిన నాటికలు, అమ్మవారి వేషధారణలతో విద్యార్థులను అలరించారు. అనంతరం వివిధ వేషధారణలతో నాటికలతో అలరించిన విద్యార్థుల ను పాఠశాల యాజ మాన్యం అభినందించడం జరిగింది. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుబ్బారెడ్డి, ఇంగ్లీష్ మీడి యం ప్రిన్సిపాల్ రేవతి, ఉపాధ్యా యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గాంధీజీ అడుగుజాడల్లో నడవాలి




చీరాల, మేజర్‌న్యూస్: మహాత్మగాంధీ జయంతిని పురస్కరించుకొని చీరాల తెల్లగాంధీ విగ్రహానికి తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మద్దులూరి మహేంద్రనాథ్ పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పట్టణ అధ్యక్షులు, తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్లు, తెలుగుదేశం, జనసేన, బీజేపి, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

## జాతిపితను స్ఫూర్తిగా తీసుకోవాలి



చీరాల, మేజర్‌న్యూస్: స్వాతంత్ర్యోద్యమ సారథి మలి సంధ్య ధీరుడు జాతిపిత మహాత్యగాంధీజీని నేటి తరం స్ఫూర్తిగా తీసుకొని ముందుకెళ్లాలని చీరాల మండల పరిషత్ అభివృద్ధి అధికారి శివసుబ్రమణ్యం అన్నారు. ముందుగా గాంధీతోపాటు అంబేద్కర్ చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం గ్రామ పంచాతీలలో పనిచేస్తున్న పలువురి పారిశుద్ధ్య కార్మికు లను ఘనంగా సన్మానించి నిత్యవసర సరులకు అందజే శారు. కార్యక్రమంలో ఈవోఆర్డీ రామకృష్ణ, ఏపీవో దాసు, సీనియర్ సహాయకులు సురేష్ బాబు, స్వచ్ఛ భారత్ మండల కోఆర్డినేటర్ జగన్, పరిషత్ కార్యాలయ సిబ్బం ది ఎంజీఎన్ ఆర్ జీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నా రు.

## నూకసాని బాలాజీకి గొల్లపూడి శుభాకాంక్షలు



తాళ్లూరు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా డాక్టర్ నూకసాని బాలాజీని నియమించడం జరిగింది నూకసాని బాలాజీకి రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి గొల్లపూడి వేణుబాబు బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కైపు రామకోటి రెడ్డి, కొర్రపాటి రామయ్య శుభాకాంక్షలు తెలిపారు.

# కూటమి ప్రభుత్వంలో గాంధీజీ కలలు సాకారం




తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన తర్లుపాడు గ్రామంలో గల ఎంపీడీవో కార్యాలయంలో గాంధీజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన మండల ఎంపీపీ సూరెడ్డి భూలక్ష్మి, ఎంపీడీవో బుర్రి చంద్రశేఖర్, పంచాయితీ కార్యదర్శి అచ్యుతరావు సూరెడ్డి సుబ్బారెడ్డి, సచివాలయంలో సర్పంచ్ పల్లెపోగు వరాలు, పంచాయితీ కార్యదర్శి అచ్యుతరావు ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు గ్రామ సభ నిర్వహించారు. మొదటిగా మహాత్ముని చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. గ్రామ సభలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని గ్రామ సభలలో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా పొలాలలో రైతులకు నీటి కంధకాలు, పండ్ల తోటలు, గొర్రెలు మేకలు, కోళ్ల పెంపకం దారులకు షెడ్లు, నీటి కుంటలు, ఇంకుడు గుంతలు, పిట్లు వంటి ఎన్నో అవకాశాలు ఉన్నాయని తర్లుపాడు ఏపీఓ కొండయ్య మహాత్మ గాంధీ ఉపాధి కార్యాలంలో పూర్తి వివరాలు తెలుసుకొని రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎపియం పిచ్చయ్య, ఉపాధిహామీ పథకం టిఎ మహ్మద్ రఫీ, ఫీల్డ్ ఆఫీసర్ ఈర్ల తిరుపతయ్య, సచివాలయ సిబ్బంది రవి, రమణారెడ్డి, శ్రీధర్ రెడ్డి, రాధా, మౌనిక, వెంకటరెడ్డి టిడిపి నాయకులు కాలంగి శ్రీనివా సులు, ఈర్ల వెంకటయ్య, గ్రామకమిటీ అధ్యక్షులు గౌతు కట్ల సుబ్బయ్య, ఎఎంసి చైర్మన్ వెన్నా రాజారామ్ రెడ్డి, జాన్ బనియన్, తర్లుపాడు మండల జనసేన అధ్యక్షులు శ్రీను, బీజేపీ అధ్యక్షులు గాయం లక్ష్మి రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

# వృద్ధాశ్రమంలో నిత్యావసర వస్తువులు పంపిణీ




కొమరోలు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కసినేపల్లె గ్రామంలో ఏర్పాటు చేసిన ఫ్రెండ్స్ ఆర్గనైజేషన్ ఫర్ రూరల్ డెవలప్మెంట్ వృద్ధాశ్రమానికి షేర్ ద విజన్ ఖమ్మం సంస్థ బుధవారం నిత్యవసర వస్తువులను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆశ్రమానికి 1500 కేజీల బియ్యం, 50 కేజీల చక్కెర, 200 కేజీల కందిపప్పు, 100 కేజీల గోధు మపిండి, ఇడ్లీ రవ్వ, నాలుగు ఫ్యాన్లు, 150 నూనె ప్యాకెట్లు, వంటకు సరిపడా అన్ని రకాలైన సరుకులను పంపిణీ చేయ డం జరిగింది. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న స్థానిక డాక్టర్ చైతన్య దీపక్ మాట్లాడుతూ అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం కసినపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన వృద్ధాశ్రమానికి షేర్ ద విజన్ ఖమ్మం సంస్థ నిర్వాహకులను అభినందించడం జరిగింది. కార్యక్రమంలో షేర్ ద విజన్ సంస్థ సభ్యులు సద్గుణ పాల్, సుధీర్, ఫ్రెండ్స్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు డాక్టర్ బిజం చిన్న నరసయ్య, స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గిరిజ, అంగన్వాడీ కార్యకర్త దీవెన మ్మ, మరియదాస్, చిన్న నరసింహులు ,వృద్ధులు, గ్రామస్తు లు పాల్గొన్నారు.

# చేనేత రక్షణకు నేతన్నలు సంఘటితం కావాలి



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తితో చేనేత పరిశ్రమ రక్షణ కోసం కార్మికులు సంఘటిత పోరాటాలకు సిద్ధం కావాలని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం (ఏఐటియుసి) రాష్ట్ర సహాయ కార్యదర్శి గొట్టుముక్కల బాలాజీ,ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం(సిఐటి యు) జిల్లా నాయకులు మురుగుడు సత్యనారాయణ లు పిలుపునిచ్చారు. మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించు కొని బుధవారం మండల కేంద్రమైన భట్టిప్రోలు రథం సెంటర్లోని మహాత్మా గాంధీ విగ్రహం వద్ద చేనేత కార్మికులు ప్లే కార్డులు చేత బూని నిరసన వ్యక్తంజేశారు.ఈ సంద ర్భంగా బాలాజీ, సత్యనారాయణ లు మాట్లాడుతూ ఆనాడు మహాత్మా గాంధీ స్వాతంత్ర్య పోరాటంలో విదేశీ వస్త్రాలను బహిష్కరించండి,స్వదేశీ వస్త్రాలను ధరించండి అని మహాత్మా గాంధీ ఇచ్చిన పిలుపుకు దేశవ్యాప్తంగా కోట్లాది మంది చేనేత కార్మికులు రోడ్లపైకి వచ్చి మహోత్సవమైన పోరాటాన్ని నిర్వహించిన ఘనత నేతన్నదన్నారు.ఈ కార్యక్రమంలో చేనేత నాయకులు దీపాల సత్యనారాయణ,బట్టు నాగమల్లేశ్వరరావు,కే. వీరమోహనరావు,కార్మికులు పార్థసారథి,అడిగోపుల ప్రసాదు, జె.నాగభూషణం,ఆకురాతి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.తొలుత మహాత్మా గాంధీ విగ్రహానికి నాగమల్లేశ్వరరావు, వీరమోహనరావులు చిలపల దండలు వేసి జోహార్లు అర్పించారు.

# బిఇసి లో గాంధీ జయంతి వేడుకలు- సూర్యలంకలో స్వచ్ఛత హీ సేవా



బాపట్ల, మేజర్‌న్యూస్: గాంధీ జయంతి సందర్భంగా బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్స్, నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో కాలేజీ, సూర్యలంక బీచ్ నందు స్వచ్ఛత సేవా కార్యక్రమాలను నిర్వహించినారు . ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ షేక్ నజీర్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ అక్టోబర్ 2, 1869 న జన్మించిన మహోన్నత వ్యక్తి అని, సత్యం, అహింస యొక్క శక్తిని విశ్వసించిన వ్యక్తి అని ఈ సూత్రాలపై ఆయనకున్న దృఢవిశ్వాసం మన దేశానికి స్వాతంత్రం తెప్పించడానికి దోహదపడిందని తెలిపారు. మనం కూడా అహింస, నిజాయితీ ,సరళత దయతో జీవించడానికి కృషి చేయవచ్చునని తెలిపారు. నెహ్రూ యువ కేంద్ర యూత్ ఆఫీసర్ కిరణ్మయి మాట్లాడుతూ స్వచ్ఛత హి సేవ కార్యక్రమం వలన సమా జంలో అందరికీ ఆరోగ్యం చేకూరుతుందని తెలిపారు. బాప ట్ల ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు బీచ్ లో శ్రమదానం చేసి వ్యర్థాలను తొలగించారు.ఈ కార్యక్రమమునకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు మరియు స్వచ్ఛంద సేవా సంస్థలు , ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ కే రాజేంద్ర, మెరైన్ పోలీసులు , ప్రజలు పాల్గొన్నారు.

# ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల ఆధ్వర్యంలో స్వభావ స్వచ్ఛత సంస్కార స్వచ్ఛత ర్యాలీ




బాపట్ల, మేజర్‌న్యూస్: ఆచార్య ఎన్జీ రంగ విశ్వ విద్యాలయం, డాక్టర్ ఎన్టీఆర్ అహర విజ్ఞాన శాస్త్ర సాంకేతిక కలాశాల విద్యార్థులు అధ్యాపకులు బుదవారం అక్టోబర్ రెండవ తేదీన బాపట్ల తహసిల్దార్ కార్యాలయం ప్రాంగణంలో గాంధీ జయంతి వేడుకేలను నిర్వహించారు. జాతిపిత విగ్రహానికి పూల మాలలు వేసి పుష్పాంజలి ఘటించారు. అలాగే విద్యార్థులలో పట్టణ ప్రజల్లో చైతన్యం తీసుకు రావటానికి స్వచ్ఛత ప్రతిజ్ఞ చేశారు. అలాగే స్వభావ స్వచ్ఛత సంస్కార స్వచ్ఛత కార్యక్రమంలో భాగంగా పరిసరాలలో ఉన్న ప్లాస్టిక్ వ్యర్థాలను చెత్తను సేకరించారు. ప్లాస్టిక్ నిర్మూలన పరిశుభ్రత యొక్క ముఖ్యత్వాన్ని తెలిపేలా ర్యాలీ నిర్వహించారు. ఒక్క అడుగు స్వచ్ఛత వైపు, ప్లాక్టిక్ వద్దు సంచులే ముద్దు, క్లీన్ ఇండియా గ్రీన్ ఇండియా అనే నినాదాలు చేస్తూ ర్యాలీని నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులకు సమాజసేవ పట్ల ఉన్న ఉత్సాహనికి ఆ కళాశాల అసోసియేట్ తినే డాక్టర్ ఎం సర్దార్ బేగ్ అభినందించారు.కళాశాల ఎన్ఎస్ఎస్ అధికారులు డా.విమల బీర, డా.బ్లెస్సీ సాగర్, ఉపాధ్యాయులు, కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీల్లు పాల్గొన్నారు.

## మహాత్ముని ఆశయాలు స్ఫూర్తిదాయకం



రేపల్లే, మేజర్‌న్యూస్: జాతిపిత మహాత్మా గాంధీ జి ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని రెవెన్యూ శాఖ మంత్రి సోదరులు అనగాని శివప్రసాద్ అన్నారు. బుధవారం గాంధీ జయంతి సందర్భంగా పట్టణంలోని ఓల్డ్ టౌన్ లో ఉన్న గాంధీ విగ్రహానికి ఆర్యవైశ్య సంఘం నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గాంధీజీ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని అనేక దేశాలలో పీడిత ప్రజల పక్షాన పోరాడే నాయకులు ఉద్య మా లు చేశారని తెలిపారు. కార్యక్రమంలో ఆ ర్యవైశ్య సంఘం నాయకులు పాల్గొన్నారు.

## గాంధీ జయంతి వేడుకలు



మార్కాపురం, మేజర్‌న్యూస్: జనపార్టీ నియోజకవర్గ కార్యాలయం నందు జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి శిరిగిరి శ్రీనివాసరావు, జనసేన నాయకులు విజయరావు, నరసింహారావు, పిన్నెబోయిన శ్రీనివాసులు, బెల్లంకొండ రామకృష్ణ, దుగ్గి రామిరెడ్డి, పూజా లక్ష్మి, పిచ్చయ్య, నాగార్జున, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

## జాతి పితకు ఘన నివాళి



తాళ్లూరు, మేజర్‌న్యూస్: సత్యం, అహింస ఆయుధాలుగా భారత దేశపు స్వేచ్ఛా స్వాతంత్ర్య సమరాన్ని ముందుండి నడిపిన జాతిపిత గాంధీజీ జయంతి సందర్భంగా మండల కేంద్రమైన తాళ్లూరు మండల కార్యాలయంలో ఎంపీపీ తాడికొండ శ్రీనివాసరావు జడ్పిటిసి మారం వెంకటరెడ్డి జాతిపితకు ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో స్టేట్ టీడీపీ మైనర్టీ సెల్ కార్యదర్శి కాలేషా వలి, టీడీపీ నాయకులు, ఐ.శ్రీనివాసులు రెడ్డి, నవులూరి విద్యా సాగర్, కె.రామయ్య, ఇంచార్జి ఎంపీడీఓ, సత్యం, ఏపిఓ మురళి, ఏపిఎం దేవరా జు తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ జయంతి వేడుకలు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయంలో గాంధీ జయంతి సందర్భంగా గిద్దలూరు తహసీల్దారు వారు మహాత్మ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి స్మరించు కున్నారు. ఆఫీసు పరిసర ప్రాంతాలలో స్వచ్ఛ భారత్ నిర్వహించారు.











# వాడవాడలా గాంధీ, లాల్ బహుదూర్‌శాస్త్రి జయంతి వేడుకలు

పొదిలి,మేజర్‌న్యూస్: పట్టణంలో స్థానిక పాత పంచాయతీ కార్యాలయంవద్ద మహాత్మా గాంధీజయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వీరితోపాటు అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి, అమ్మవారి శాల వద్ద ఉన్న గాంధీజీ, పొట్టి శ్రీరాములు విగ్రహాలకు, ఎంపిడీఓ కార్యాలయం వద్ద ఉన్న గాంధీజీ, సర్వేపల్లి రాధాకృష్ణన్, వివేకానంద స్వామి జగజ్జీవన్‌రావు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌ల విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో మానవత చైర్మన్ మువ్వల పార్థసారథి, ప్రెసిడెంట్ సామంతపూడి నాగేశ్వరావు, సెక్రటరీ బండి అశోక్, జిల్లా కన్వీనర్ ఎలమందారెడ్డి, డైరెక్టర్ తానికొండ వెంకట్రావు, ఎర్రం రెడ్డి వెంకటేశ్వర రెడ్డి, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ బీవీ రెడ్డి, జాయింట్ సెక్రెటరీ భూమా సుమంత్, పర్యావరణ ఇన్చార్జి మేడా నరసింహారావు, మానవత సభ్యులు సోమిశెట్టి శ్రీదేవి, కిరణ్మయి మానవత సభ్యులు ఫోటో స్టూడియో శ్రీకాంత్, శ్రీధర్, పైడిమరి సతీష్, సిమెంట్ షాప్ శ్రీనివాసరావు, సామి శ్రీనివాసరావు మానవత సిబ్బంది రాజ్ కుమార్ పాల్గొన్నారు.

**అద్దంకిలో...**

రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ అద్దంకి ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీజీ 155వ జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని మీరా బంకు వద్ద గల గాంధీ విగ్రహానికి రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య ఇతర సభ్యులు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఆయన పరిశుభ్రతకు పెద్దపీట వేశారని, ఆయన స్ఫూర్తితోనే భారత ప్రభుత్వం స్వచ్ఛభారత్ అనే కార్యక్రమం చేపట్టినదని పేర్కొన్నారు. పారిశుద్ధ్య కార్మికులలకు నూతన వస్త్రాలు.. ముగ్గురు పారిశుధ్య కార్మికులలకు రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య నూతన వస్త్రాలు బహుకరించారు. ఈ కార్యక్రమంలో రోటరీ ట్రెజరర్ మలాది శ్రీనివాసరావు, అసిస్టెంట్ గవర్నర్ షేక్ మొహమ్మద్ రఫీ, విద్వాన్ జ్యోతిచంద్రమౌళి, డాక్టర్ దేవ పాలన, దివాకర దత్తు, పి ఎల్ వి నరసింహారావు, సందిరెడ్డి శ్రీనివాసరావు, అద్దంకి లేవిప్రసాద్, సంకా సుబ్రహ్మణ్యం, కొల్లిపర నాగయ్య, తాళ్లూరి బాబురావు, ఉరిటి శ్రీనివాసరావు, అంజాద్ భాషా, తమ్మన శ్రీనివాసరావు, కొల్లా భువనేశ్వరి, చామర్తి గురుశేఖర్, చిన్ని కామేశ్వరావు, లక్కరాజు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

**మద్రిపూడి పోలీస్‌స్టేషన్లో...**

స్థానిక పోలీస్‌స్టేషన్లో జాతిపిత మహాత్మాగాంధీ జయంతితో పాటు లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి వేడుకలు బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మాగాంధీ లాల్ బహుదూర్ శాస్త్రి చిత్రపటానికి పూలమాలవేసి ఎస్సై రమేష్‌బాబు, పోలీస్ సిబ్బందితో కలిసి నివాళులర్పించారు.ఎస్ఐ మాట్లాడుతూ స్వతంత్ర పోరాటంలో ఆయన కీలకపాత్ర పోషించారని, వారి ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాలన్నారు.

**చీమకుర్తిలో..**

జాతిపిత మహాత్మా గాంధీ 150వ జయంతి వేడుకలు లయన్స్ క్లబ్ ఆఫ్ చీమకుర్తి మరియు చీమకుర్తి మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలుత మెయిన్ రోడ్‌లోని డాక్టర్ జవహర్ హాస్పిటల్ దగ్గర నుండి బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. బస్టాండ్ సెంటర్లోని మహాత్మాగాంధీ, జాతీయ నాయకుల విగ్రహాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. వాసవి కళ్యాణ మండపంలో మహాత్మాగాంధీ జయంతి సభ లయన్స్ క్లబ్ అధ్యక్షులు నూనె హేమ సుందరం అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన లయన్స్ క్లబ్ ఆఫ్ చీమకుర్తి వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ బి జవహర్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ ఆశయాలు ప్రపంచమంతా ఎప్పటికీ ఆదర్శనీయం అని అన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన లైన్స్ జిల్లా అడ్వైజర్స్ చలువాది బద్రి నారాయణ, నూనె సుబ్రహ్మణ్యం, మహాత్మాగాంధీ జీవిత విశేషాలు గురించి తెలియజేశారు. అనంతరం శ్రీ వాసవి యూత్ సహకారంతో రక్తదానం శిబిరాన్ని నిర్వహించారు పలువురు యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ప్రభుత్వ విభాగాలలో క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న ఉద్యోగులైన ఉత్తమ నర్స్, ఉత్తమ అంగన్వాడిఆయా, ఉత్తమ ఆశా కార్యకర్త, ఉత్తమపోస్ట్మాన్, ఉత్తమ కానిస్టేబుల్, ఉత్తమ స్లీపర్లను ఎంపిక చేసి వారిని సన్మానించి నూతన వస్త్రములు బహుకరించారు. 50మంది వృద్ధులకు దుప్పట్ల పంపిణీ చేయడం జరిగింది ఇంకా కొన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ డైరెక్టర్ చలువాది రమేష్. సెక్రెటరీ ఎస్ అంజిరెడ్డి గెలాక్సీ క్లబ్ డైరెక్టర్ ముత్యాల ప్రసాదు ఆర్యవైశ్య సంఘం కార్యదర్శి మద్ది వెంకట్రావు వాసవి యూత్ అధ్యక్షులు జి శరవన్ మున్సిపల్ మాజీ చైర్మన్ రాఘవరావు పెన్షనర్ సంఘం అధ్యక్షులు మద్రి లక్ష్మీ నారాయణ, లయన్స్ జిల్లా వైస్ గవర్నర్ ఆర్ లక్ష్మీ నారాయణ, పాస్ట్ గవర్నర్ పి విజయ్ కుమార్ రెడ్డి, జెవివి అధ్యక్షులు నల్లూరి వెంకటేశ్వరరావు, పాల్గొన్నారు.

**ఒంగోలులో...**



జాతిపిత మహాత్మా గాంధీ జీవితం ఆదర్శనీయమని, వారి చూసిన మార్గం అనుసరణీయమని భారతీయ జనతా పార్టీ ఒంగోలు అసెంబ్లీ కన్వీనర్ యోగయ్య యాదవ్ అన్నారు. 150వ జయంతి, లాల్ బహదూర్ శాస్త్రీ జయంతిలను ఒంగోలులో ఘనంగా నిర్వహించారు. స్థానిక గాంధీరోడ్డులో ఉన్న మహాత్ముని విగ్రహానికి పూల దండలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమములో బిజెపి ఒంగోలు అసెంబ్లీ కో కన్వీనర్ సీతా రామయ్య, మండల అధ్యక్షులు గుర్రం రంగనాథ్, గుజ్జుం సత్యనారాయణ, తిరుమల, శిరీష్, పెట్లూరి ప్రసాదరావు, రమేష్, శ్రీనివాస్, కృష్ణ, శ్రీనివాస్, శివ తదితరులు పాల్గొన్నారు.

## ఆక్రమణలు తొలగింపు ప్రారంభించిన కమిషనర్



పొదిలి, మేజర్‌న్యూస్: మసీదు వద్ద బస్టాండ్ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ సమీపంలోని ఇరువైపుల సైడ్ కాలువలపై నిర్మించిన ఆక్రమణ లను జెసిబి సహాయంతో బుధవారం రెండో రోజు తొలగించారు. మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు ఆక్రమాల తొలగింపును దగ్గరుండి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పొదిలిలో ఆక్రమణలు తొలగించి డ్రైనేజీ వ్యవస్థ మెరుగు పరుస్తామన్నారు .ఆక్రమణ విషయంలో ఎవరిని ఉపేక్షించేది లేదని చెప్పారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న నగర పంచాయతి అధికారులు మరియు సిబ్బంది, ఆక్రమణ తొలగింపులో ఎటువంటి ఇబ్బంది లేకుండా కార్యక్రమంలో పాల్గొన్న ఎస్సై వి.వేమన,పోలీసులు పాల్గొన్నారు.

## మార్కాపురం ఎమ్మెల్యే కందులను మర్యాద పూర్వకంగా కలిసిన పొదిలి ఎక్సైజ్ సీఐ



పొదిలి, మేజర్‌న్యూస్: మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డిని పొదిలి ఎక్సైజ్ సీఐగా బాధ్యతలు చేపట్టిన టి.అరుణ కుమారి మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. ఈమె తో పాటు ఎస్సై సైమన్ ఉన్నారు.

## నేడు చీమకుర్తి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

చీమకుర్తి, మేజరన్యూస్: 3వ తేదీ గురువారం ఉదయం 11 గంటలకు చీమకుర్తి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ యద్దనపూడి శ్రీనివాసరావు అధ్యక్షతన జరుగుతుందని ఎంపీడీవో రాఘవేంద్ర తెలిపారు. కావున సమావేశానికి వైస్ ఎంపీపీలు, ఎంపీటీసీలు,సర్పంచులు, కో ఆప్షన్ సభ్యులు, మండల స్థాయి అధికారులు అందరూ వారి వారి ప్రగతి నివేదికలతో సమావేశానికి ఎంపీడీవో రాఘవేంద్ర కోరారు.


## నూతన మద్యం పాలసీని తక్షణమే రద్దు చేయాలి

**పిఓడబ్ల్యు, ఐద్వా ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య సంఘాల డిమాండ్**




ఒంగోలు, మేజర్‌న్యూస్ : తెలుగుదేశం ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన మద్యం పాలసీని తక్షణమే రద్దు చేయాలని, సంపూర్ణ మద్యపాన నిషేధం వైపుగా ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలని ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.పద్మ డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అమలు చేయబోతున్న నూతన మద్యపాలసిన రద్దు చేయాలని కోరుతూ అక్టోబర్ 2 గాంధీ జయంతి రోజున పిఓడబ్ల్యు, ఐద్వా, మహిళా సమాఖ్యల ఆధ్వర్యంలో ఒంగోలులో ప్రదర్శన నిర్వహించి గాంధీ విగ్రహం దగ్గర ధర్నా నిర్వహించారు. ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.పద్మ మాట్లాడుతూ సంపూర్ణ మద్యపాన నిషేధం అమలు జరిగిన రోజుల్లో రాష్ట్రంలో క్రైమ్ రేటు బాగా తగ్గిపోయిందని ప్రమాదాల సంఖ్య తగ్గిందని కుటుంబాల ఆదాయం పెరిగి ప్రజల కొనుగోలు శక్తి పెరిగిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య కార్యదర్శి ఎన్.విజయ అధ్యక్ష వహించారు. ఈ సభలో ఐద్వా నాయకురాలు కే.రమాదేవి, ఐద్వా నుంచి ఎస్కే. నాగూర్ జి .ఆదిలక్ష్మి బి. రాజలక్ష్మి, బి. గోవిందమ్మ, కె.రాజేశ్వరి, ఎస్.ఇంద్ర జ్యోతి, మహిళా సమైక్య ఎం. విజయ, కే.అనంతలక్ష్మి, లక్ష్మి, పిఓడబ్ల్యూ నుండి జిల్లా అధ్యక్షులు శాఖమూరి భారతి కార్యదర్శి వాకా మంజుల జిల్లా నాయకులు సిహెచ్ పద్మ, అమ్మాజీ, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా ప్రసన్నాంజనేయునికి అరటిపండ్ల పూజ



అద్దంకి మేజర్‌న్యూస్: సింగరకొండ క్షేత్రములో కొలువై ఉన్న ప్రసన్నాంజనేయ స్వామి వారికి బుధవారం మహాలయ అమావశ్య సందర్భంగా అరటికాయల పూజ అత్యంత వైభవోపేతంగా జరిగింది. ప్రాతఃకాల సుప్రభాతం, గోపూజ, బిందెతీర్థం, అనంతరం స్వామి వారికి అభిషేక కార్యక్రమం అలంకరణ జరిగాయి. తదుపరి వేదపండితులు అర్చకులు ఉభయ దాతలు వేదస్వస్తి మంగళవాయిద్యములతో ఆలయ ప్రదక్షిణ వినాయక, సుబ్రహ్మణ్య స్వామి వార్లకు జీవధ్వజ ఉత్థవాహనానికి నారికేళఫల సమర్పణ తదుపరి గణపతి పూజ ఋత్విక్వరుణ అనంతరం 11 ఆవృత్తములుగా దేవస్థానం వేదపండి తులు అర్చకులు అరటికాయలతో పూజా కార్యక్రమము నిర్వహించారు. స్వామి వారికి మహానివేదన పంచహారతులు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉభయ దాతలుగా కొరిశపాడు మండలం కుర్రవాని పాలెం కు చెందిన నాదెండ్ల కోటేశ్వరరావు పద్మజ దంపతులు వ్యవహరించారు. పూజ అనంతరం దేవస్థానం వేదపండితులు అర్చకులు భక్తులను ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేశారు . ఈ సందర్భంగా వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ సహాయ కమీషనర్ తిమ్మానాయుడు నేతృత్వంలో సిబ్బంది ఏర్పాట్లు చేశారు.

**నేటి నుంచి దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు....**

సింగరకొండ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానానికి అనుబంధ ఆలయమైన శ్రీ గాయత్రి పరమేశ్వరి అమ్మవారి దేవి శరన్నవరాత్రి మహెూత్సవ కార్యక్రమాలు గురువారం నుంచి ప్రారంభం కానున్నట్లు ఆలయ సహాయ కమిషనర్ తిమ్మా నాయుడు తెలిపారు. మూడో తేదీ గురువారం నుండి 12వ తేదీ శనివారం వరకు జరుగు వివిధ పూజా కార్యక్రమాలలో పాల్గొనవలసిన భక్తులు దేవస్థాన కార్యాలయం నందు సంప్రదించవలసిందిగా ఆయన కోరారు.

## వెంకయ్య ఆశ్రమంలో గాంధీ జయంతి వేడుకలు



మార్టూరు, మేజర్‌న్యూస్: గవర్నమెంట్ హాస్పిటల్ పక్కన రోడ్‌లోని వెంకయ్య ఆశ్రమంలో గాంధీ జయంతి సందర్భంగా గడ్డం మస్తాన్ వలి ఆశ్రమంలో వృద్ధులకు స్వీట్లు, పండ్లు, బ్రెడ్‌లు పంపిణీ చేశారు. మస్తాన్ వలి మాట్లాడుతూ గాంధీజీ దేశం కోసం ఎంతో కృషి చేశారని అలాంటి మహనీయులు జయంతి ఆశ్రమంలో జరిపించడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఆశ్రమ అధ్యక్షులు తన్నీరు శివ రాజేష్ దాతలకు ధన్యవాదాలు తెలిపారు.

# హిందువుల మనోభావాలను గౌరవించాలి

## లడ్డూ కల్తీ దోషులను కఠినంగా శిక్షించాలి: షేక్ రియాజ్ డిమాండ్

## ఒంగోలులో వీర, తెలుగు మహిళలు ఓం నమో నారాయణాయ సంకీర్తన భజన


ఒంగోలు, మేజర్‌న్యూస్ : జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ పిలుపుమేరకు సనాతన ధర్మ పరిరక్షణలో భాగంగా ఒంగోలు నగరంలో ఉమ్మడి ప్రకాశం జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు షేక్ రియాజ్, రవిశంకర్ గ్రూప్ అధినేత కంది రవిశంకర్ ఆధ్వర్యంలో వీర మహిళలు, తెలుగు మహిళలు సంయుక్తంగా ఒంగోలు నగరంలో సమతానగర్ వేంకటేశ్వరస్వామి గుడి వద్ద నుండి అద్దంకి బస్టాండ్ ఎన్టీఆర్ బొమ్మ వద్ద వరకు ఓం నమో నారాయణాయ సంకీర్తన భజన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా షేక్ రియాజ్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో కోట్లాదిమంది ఆరాధించే కలియుగ దైవం వేంకటేశ్వరస్వామి ప్రసాదమైన లడ్డును కల్తీ నెయ్యితో అపవిత్రం చేసినందుకు కాను జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఒంగోలు నియోజకవర్గంలో ఈ భజన కార్యక్రమం చేపట్టడం జరిగిందని అన్నారు. విచారణ చేపట్టి దోషులను శిక్షించాలని డిమాండ్ చేశారు. అలానే కంది రవిశంకర్ మాట్లాడుతూ ఈ ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో తిరుమల పవిత్రతను కాపాడుతామని, భక్తులు మనోభావాలు దెబ్బ తినకుండా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని, లడ్డును కల్తీ చేసిన నెయ్యితో చేసి





భక్తుల మనోభావాలు దెబ్బతీసిన వ్యక్తుల మీద కఠినమైన చర్యలు తీసుకోవాలన్నారు. అప్పుడే భక్తుల మనోభావాలు దెబ్బ తినకుండా ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు నాగిశెట్టి బ్రహ్మయ్య, ఉమ్మడి ప్రకాశం జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు చిట్టెం ప్రసాద్, ఉమ్మడి ప్రకాశం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శులు చనపతి రాంబాబు, కళ్యాణ్ ముత్యాల, రాయని రమేష్, కృష్ణ పెన్నా ప్రాంతీయ కమిటీ సభ్యురాలు బొందిల శ్రీదేవి, కొత్తపట్నం మండల అధ్యక్షులు నున్న జానకి రామ్, ఒంగోలు నగర జనసేన పార్టీ ఉపాధ్యక్షులు పిల్లి రాజేష్, జిల్లా కార్యక్రమాల కమిటీ సభ్యులు మేడిశెట్టి సుబ్బారావు, ఒంగోలు నగర జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శులు పల్ల ప్రమీల, దండే అనిల్, ఆర్‌కె నాయుడు ముత్యాల, ఒంగోలు నగర జనసేన పార్టీ కార్యదర్శులు మనోజ్ రాయల్,మాల్యాద్రి నాయుడు, తోట శబరి,గోవింద్ కోమలి, ఆకుపాటి ఉష, మాదాసు సాయి నాయుడు,ఒంగోలు నగర జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శి తన్నీరు ఉష, సుంకర కళ్యాణి, 21వ డివిజన్ అధ్యక్షురాలు వాసుకి నాయుడు, 20వ డివిజన్ అధ్యక్షురాలు శీలం నాగేంద్ర కుమారి, సీనియర్ నాయకురాలు నక్క ప్రమీల, వై.అనూష, 47వ డివిజన్ అధ్యక్షులు నాగరాజు, 38వ డివిజన్ అధ్యక్షులు ఆలా నారాయణ,10వ డివిజన్ అధ్యక్షులు శ్రీహరి, 9వ డివిజన్ అధ్యక్షులు నరసింహారావు, 8వ డివిజన్ అధ్యక్షురాలు అనిత, 4వ డివిజన్ అధ్యక్షులు శ్రీహరి, 2వ డివిజన్ అధ్యక్షులు బ్రహ్మనాయుడు, 15వ డివిజన్ అధ్యక్ష ఉపాధ్యక్షులు ఉంగరాల సాయి, ఉదయ్, 16వ అధ్యక్షులు ఉపాధ్యక్షులు శ్రీ హరి, శ్రీకాంత్, 25వ డివిజన్ ఉపాధ్యక్షులు చెన్ను నరేష్, 26వ డివిజన్ అధ్యక్షులు ఇర్ఫాన్,31వ డివిజన్ అధ్యక్షులు వాసని అంకబాబు, ఉపాధ్యక్షులు బండారు గిరి, 44వ డివిజన్ అధ్యక్షులు కుంచాల సుబ్బారావు, 48వ పీవీ శ్రీనివాసరావు, 49వ డివిజన్ అధ్యక్షులు సుధీర్, జనసేన నాయకులు వాసు, సాయి, నారాయణ, కుమార్, వెంకటేశ్వర్లు, రామకృష్ణ, అవినాష్,తదితరులు మరియు తెలుగు మహిళలు పసుపులేటి సునీత, నిడమానూరి పావని, రాణి,ఆర్ల వెంకటరత్నం, అనంతమ్మ, గంగవరపు పద్మావతి, కొక్కిలిగడ్డ లక్ష్మి, ఎం. ప్రశాంతి, షేక్. ముంతాజ్, అరిఫా, తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి శ్రీ హరిహర క్షేత్రంలో శరన్నవరాత్రి వేడుకలు

చీమకుర్తి, మేజర్‌న్యూస్: దసరా పండగ సందర్భంగా చీమకుర్తి శ్రీ హరిహర క్షేత్రంలో శిద్దా వెంకటేశ్వర్లు వెంకట సుబ్బమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈనెల 3 వ తేదీ నుండి 12 వ తేదీ వరకు దేవి శరన్నవరాత్రి వేడుకలు అత్యంత వైభవంగా జరపనున్నట్లు శ్రీ హరిహర క్షేత్రం నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. అక్టోబర్ 3 గురువారం సాయంత్రం 6 గంటలకు మాజీమంత్రి శిద్దా రాఘవ రావు, శిద్దా లక్ష్మి పద్మావతి దంపతులు, వారి సోదరులు కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో జరుపనున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలియచేశారు. శ్రీ హరిహర క్షేత్రంలో గురువారం నుంచి ప్రారంభం కానున్న దసరా శరన్నవరాత్రి ఉత్సవాలకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని అర్చకులు శ్రీ హరి వెంకట కుమారా చార్యులు నిర్వాహకులు కోరారు.




దసరా శరన్నవరాత్రుల వేడుకలు అంకురార్పణ



## నారా లోకేష్‌ను కలసిన చౌకధరల దుకాణాల డీలర్ల అసోసియేషన్ నాయకులు

పొదిలి, మేజర్‌న్యూస్: ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్‌ను ఉండవల్లిలోని నివాసంలో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు దివి లీలా మాధవరావు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గౌస్ భాషా, నాయకులు కలిసి వినతిపత్రం అందజేశారు. రేషణ లైజేషన్ చేసి కార్డులు సమానం చేసిన తరువాత బైఫర్ కేషన్ చేయవలసినదిగా విజ్ఞప్తి చేశారు. డీలర్స్‌కు 5000 నుండి 7000 గౌరవవేతనంతో పాటు క్వింటాల్ బియ్యానికి 200 కమిషన్ పెంచాలని డీలర్ల ద్వారా సరుకులు పంపిణి జరిగే విధంగా ఏర్పాటు చేయాలనీ విజ్ఞప్తి చేశారు. మంత్రి లోకేష్ సానుకూలంగా స్పందించి ప్రభుత్వంతో చర్చించి న్యాయం చేస్తామని చెప్పారన్నారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి అధ్యక్షులు కొప్పాక శేషు గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి వరప్రసాద్ మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి హేమలత అనకాపల్లి నాయుడుబాబు పాల్గొన్నారు.



## మొక్కలు నాటిన జనసైనికులు

మద్దిపాడు, మేజర్‌న్యూస్: జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా మండల జనసేన పార్టీ ఉపాధ్యక్షులు ఆరెం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో రాచవారిపాలెం గ్రామంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల జనసేన పార్టీ అధ్యక్షులు నున్న బాల సుబ్రమణ్యం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పిలుపుమేరకు జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా రాచవారిపాలెం గ్రామంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని ఆయన అన్నారు. జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు జనార్ధన స్వామి, ఆంజనేయస్వామి ఆలయాల ఆవరణంలో, గ్రామ సచివాలయం కార్యాలయ ఆవరణంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి అంగలకుర్తి నరసింహారావు, జనసేన పార్టీ సీనియర్ నాయకులు కనపర్తి శేషయ్య చౌదరి, ఘడియపూడి సత్యం, గ్రామ టిడిపి పార్టీ అధ్యక్షులు అడ్డాల ఫణీంద్ర కుమార్ గ్రామ ఉపసర్పంచి ఎద్దు వెంకట్రావు, జనసేన పార్టీ నాయకులు కంచర్ల బ్రహ్మ నాయుడు, కట్టా విజయ్, యాదాల రామాంజనేయులు, నూకతోటి ఇమ్మానుయేలు, రెబ్బవరపు అనీల్, దిడ్డి కొండలరావు, కూచిపూడి నాగభూషణం, రంకెల మల్లికార్జున, వాసు తదితరులు పాల్గొన్నారు.



## జాతిపిత జీవితం స్ఫూర్తిదాయకం: కరస్పాండెంట్ శ్రీనివాసరెడ్డి

### గాంధీ ఇ-టెక్నో స్కూల్లో ఘనంగా గాంధీజీ జయంతి వేడుకలు

ఒంగోలు, మేజర్‌న్యూస్: మహాత్మా గాంధీజీ జీవితం ఎందరికో స్ఫూర్తిదాయకమని గాంధీ ఇ-టెక్నో స్కూల్ కరస్పాండెంట్ ఆళ్ళ శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం నగరంలోని మంగమూరు రోడ్డులో ఉన్న స్కూల్లో 155వ మహాత్ముని జయంతి వేడుకలను ప్రిన్సిపల్ మాధురి పర్యవేక్షణలో ఘనంగా నిర్వహించారు. గాంధీజీ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం కరస్పాండెంట్ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ దేశం కోసం మహాత్మా గాంధీ తన జీవితాన్ని త్యాగం చేశారన్నారు. ఆయన చూపిన మార్గాలు ఆచరణీయమన్నారు. ప్రిన్సిపల్ మాధురి మాట్లాడుతూ జాతిపిత మహాత్మా గాంధీజీ జీవితం అందరికి ఆదర్శం అన్నారు. విద్యార్థి దశ నుండే ఆయన చూపిన మార్గాన్ని అనుసరించాలని, అలా చేయడం వలన సమాజంలో ఉత్తమ పౌరులుగా ఆదర్శంగా నిలుస్తారని వివరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన, వకృత్వం, చిత్రలేఖనం పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఉపాధ్యాయ, సిబ్బంది ఉన్నారు.



## మహాత్ముని మార్గంలో నడుద్దాం: టిడిపి నేతలు

ఒంగోలు, మేజర్ న్యూస్ : మహాత్ముడు చూసిన మార్గంలో ప్రతీ ఒక్కరూ నడవాలని టిడిపి నేతలు పిలుపునిచ్చారు. మహాత్మా గాంధీ జయంతిని సందర్భంగా ఒంగోలులో నగరంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక గాంధీ రోడ్డులోని విగ్రహానికి ఒంగోలు నియోజకవర్గ టీడీపీ ఆధ్వర్యంలో నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మేయర్ గంగాడ సుజాతతో పాటు టిడిపి ముఖ్య నేతలు ఉన్నారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ గాంధీజీ మార్గం ఆచరణీయం అన్నారు. ఆయన చూపిన మార్గంలో మనందరం నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు, తెలుగు మహిళలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.





## మహాత్ముడు చూపిన మార్గం ఆచరణీయం: శిద్దా రాఘవరావు

ఒంగోలు, మేజర్‌న్యూస్: మహాత్మాగాంధీ చూపిన మార్గం ఆచరణీయమని మాజీ మంత్రి శిద్దా రాఘవరావు అన్నారు. బుధవారం మహాత్మా గాంధీజీ జయంతి సందర్భంగా ఒంగోలులోని వారి నివాసంలో మహాత్ముడి చిత్రపటానికి పూలదండలు వేసి నివాళులర్పించారు. అనంతరం శిద్దా రాఘవరావు మాట్లాడుతూ మహాత్ముడి జీవితం అందరికి ఆదర్శనీయం అన్నారు. ఆయన చూపిన మార్గంలో మనందరం ముందుకు వెళ్లాలని ఆయన కోరారు.

# మద్యం వద్దు - మంచి నీళ్లు కావాలి

## గాంధీ జయంతి రోజున ఐద్వా మహిళల నిరసన




కనిగిరి, మేజర్‌న్యూస్: మద్యం నూతన పాలసీని వ్యతిరేకిస్తూ పట్టణంలో ఐద్వా ఆధ్వర్యంలో మహిళలు బుధవారం సాయంత్రం నిరసన ర్యాలీ చేపట్టారు. స్థానిక సబ్ ట్రెజరీ కార్యాలయం వద్ద గల గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి నిరసన తెలిపారు. మద్యం వద్దు మంచినీళ్లు కావాలి అంటూ ప్ల కార్డులు ప్రదర్శిస్తూ నినాదాలు చేశారు. ఐద్వా నాయకురాలు ఎస్ కే బషీర, ప్రసన్నలు మాట్లాడుతూ గత ప్రభుత్వం మద్యం విక్రయాలతో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడగా ప్రస్తుత ప్రభుత్వం కూడా అదే విధానాన్ని కొనసాగిస్తూ నూతన మద్యం పాలసీ విధానాన్ని తీసుకురావడం దారుణం అన్నారు. సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తామని అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం పాలన వంద రోజులు దాటిన ఇచ్చిన హామీలను అమలు చేయలేకపోవడం ప్రజలను మోసగించడమేనని విమర్శించారు. నిత్యవసర ధరలు ఆకాశాన్ని అంటడంతో సామాన్య ప్రజల జీవనం మారిందని అదుపు చేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకులు శాంత కుమారి, రత్తమ్మ, ఎలిశమ్మ, వెంకటమ్మ, లాల్ బి, రమణమ్మ, ఆదిలక్ష్మి, పొట్టెమ్మ, సిఐటియు జిల్లా నాయకులు పిసి కేశవరావు, డివైఎఫ్ఐ నాయకులు నరేంద్ర, సిఐటియు నాయకులు ఏడుకొండలు, పిచ్చయ్య, టోపీవలి, జి.కొండల రావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వచ్ఛ భారత్ దినోత్సవం



కనిగిరి, మేజర్‌న్యూస్: గాంధీజయంతి, స్వచ్ఛ భారత్ దినోత్సవం సంధర్భంగా బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని మహాత్మాగాంధీ విగ్రహానికి అధికారులు, రాజకీయ నేతలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సంధర్భంగా మెప్మా, విద్యార్థులు, పొలిటికల్ లీడర్లు, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో ప్రధాన వీధుల్లో గుండా స్వభావ స్వచ్ఛత సంస్కార స్వచ్ఛత, పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత, పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు, ఆరోగ్యమే మహాభాగ్యం, స్వచ్ఛత కొరకు ఒక్క అడుగు అనే నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం పామూరు బస్టాండ్‌లో మానవహారం ఏర్పడి స్వచ్ఛత ప్రతిజ్ఞ చేశారు. మహాత్మా గాంధీ నాయకత్వాన్ని గౌరవిస్తూ స్వచ్ఛతను మన జీవన విధానంగా మార్చుకునేలా సమిష్టిగా ముందడుగు వేయాల్సిన బాధ్యత మనందరిపై ఉన్నదని చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, కమిషనర్ డానియేలు జోషఫ్ అన్నారు. గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యానికి ప్రతి ఒక్కరూ పాటుపడాలని కోరారు. కార్యక్రమంలో పట్టణ టీడిపి అధ్యక్షులు తమ్మనేని శ్రీనివాసులు రెడ్డి, యువత అధ్యక్షులు షేక్ ఫిరోజ్, పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి తమ్మనేని వెంకటరెడ్డి, పురపాలక సంఘ మేనేజర్ ప్రసాద్, అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యురాలు డాక్టర్ ప్రియర్షా నందా, శానిటరీ ఇన్స్పెక్టర్ నాయబ్ రసూల్, హెల్త్ ఇన్స్పెక్టర్ చెన్నకేశవులు, ఎఈ కోటేశ్వరరావు, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ రమేష్ బాబు, జి.ఎస్ అండ్ జి.డి.కె ఫౌండేషన్ కోఆర్డినేటర్ నవ కుమార్, మెప్మా అధికారి రమణమ్మ, శానిటరీ సెక్రెటరీలు, సచివాలయం సిబ్బంది, మెప్మా పొదుపు మహిళా సంఘాలు, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, వైష్ణవి మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థునులు, పురపాలక సంఘం, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఐదుగురు జూదరుల అరెస్ట్



కనిగిరి, మేజర్‌న్యూస్: పేకాట ఆడుతున్న ఐదుగురిని అరెస్ట్ చేసి వారి వద్ద 2080 రూపాయలు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై టి.శ్రీరామ్ తెలిపారు. మండలంలోని వాగుపల్లి గ్రామ సమీపంలో పేకాట ఆడుతున్నారనే సమాచారంతో బుధవారం తమ సిబ్బందితో దాడిచేసి ఐదు మంది జూదరులను పట్టుకుని వారి నుండి పేక ముక్కలు, రూ.2080ల నగదును స్వాధీనం చేసుకొని వారిని స్టేషన్‌కు తరలించినట్లు చెప్పారు. మండలంలో ఎక్కడైనా పేకాట, కోడి పందాలు, చట్ట వ్యతిరేకమైన కార్య కలాపాలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## కొప్పరం ఎరువుల దుకాణంలో చోరీ కేసు నమోదు

సంతమాగులూరు మేజర్‌న్యూస్: మండలంలోని కొప్పరం గ్రామంలో బల్లికురవ వెళ్లే రోడ్డులో గల సయ్యద్ మనసు తండ్రి ఫరీద్ ఎరువుల దుకాణంలో మంగళవారం అర్ధరాత్రి గుర్తు తెలియని దుండగులు సుమారు 650 పురుగు మందుల డబ్బాలు చోరీకి గురైనట్లు క్లూస్ టీం వచ్చి సోదాలు నిర్వహించినట్లు ఎస్సై ఎం పట్టాభి రామయ్య తెలిపారు సుమారు రెండు లక్షల విలువైన సరుకు చోరీకి గురైనట్లు తెలిపారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పట్టాభి రామయ్య తెలిపారు



## పోలీస్‌స్టేషన్లో గాంధీ జయంతి వేడుకలు



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మహాత్మ గాంధీ జయంతి వేడుకలు బుధవారం జరుగుమల్లి పోలీస్ స్టేషన్లో ఎస్సై యు.పున్నారావు ఆధ్వర్యంలో చేపట్టారు తొలుత గాంధీజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ప్రతి ఒక్కరు గాంధీజీ అడుగు బాటలో నడవాలని గాంధీ చేపట్టిన సేవలు గురించి మరోసారి గుర్తు చేశారు. ఎస్సైతో పాటు పోలీస్ సిబ్బంది చక్రవర్తి పాల్గొన్నారు.

## ఎక్సైజ్ సీఐ భాస్కర్‌రావును కలిసిన టీడీపి నాయకులు



కనిగిరి, మేజర్‌న్యూస్: నూతన ఎక్సైజ్ సిఐగా భాద్యతలు స్వీకరించిన విజయ భాస్కర్ రావును పట్టణ టీడీపి నాయకులు బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సంధర్భంగా సీఐను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. సీఐను కలిసిన వారిలో పట్టణ టీడీపి అధ్యక్షులు తమ్మనేని శ్రీనివాసులురెడ్డి, పట్టణ యువత అధ్యక్షులు షేక్ ఫిరోజ్, మైనారిటీ నాయకులు షేక్ అహ్మద్, రిజ్వాన్ తదితరులు ఉన్నారు.

## మహాత్మాగాంధికి టీడీపి నాయకులు నివాళి



కనిగిరి, మేజర్‌న్యూస్: జాతిపిత మహాత్మాగాంధి జయంతి సంధర్భంగా స్థానిక ఆర్డీఓ కార్యాలయం సమీపంలోని గాంధి విగ్రహానికి పట్టణ టీడీపి నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు .సత్యాగ్రహమే ఆయుధంగా అహింసా మార్గంలో పోరాడి కోట్లాది మంది భారతీయులకు స్వేచ్ఛా స్వాతంత్ర్యాన్ని అందించిన మహోన్నత వ్యక్తి గాంధీజీ అని పేర్కొన్నారు. గాంధీజి చూపిన మార్గం అనుసరణీయమని ఆయన చూపిన మార్గంలో పయనించాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ టీడిపి అధ్యక్షులు తమ్మనేని శ్రీనివాసులురెడ్డి, పట్టణ యువత అధ్యక్షులు షేక్ ఫిరోజ్, పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి తమ్మనేని వెంకటరెడ్డి, మండల టీడీపి అధ్యక్షులు నంబుల వెంకటేశ్వర్లు ,మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ వివిఆర్ మనోహరరావు, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ ఐవి నారాయణ, బీసి నాయకులు చింతలపూడి తిరుపాలు, షేక్ అహ్మద్, కోటా సురేష్, రిజ్వాన్, వై.శ్రీనివాసులురెడ్డి, కె.శ్రీరాములు తదితరులు ఉన్నారు.

## ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



కనిగిరి, మేజర్‌న్యూస్: గాంధీ జయంతి వేడుకలను పట్టణంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో బుధవారం ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, కమీషనర్ డానియెల్ జోషఫ్‌లు గాంధి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అలాగే స్థానిక పోలీస్టేషన్‌లో ఎస్సై టి.శ్రీరామ్, అటవీ శాఖ కార్యాలయంలో డిఆర్వో తులసీరావు, ఆర్డీఓ కార్యాలయంలో ఎన్జీఓ అధ్యక్షులు పిల్లి రమణారెడ్డి, ఏపిటిఎఫ్ కార్యాలయంలో ఏపీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ రాజ్ కుమార్ మహాత్మాగాంధీ చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పామూరు డిఆర్వో వెంకటసుబ్బయ్య, ఏపిటిఎఫ్ నాయకులు కె.రామ్మోహన్, కెవి సుబ్బయ్య, పి.మాలకొండయ్య, ఒంగోలు వెంకటేశ్వర్లు, పి.మహ్మద్‌రఫి, ఎన్.రమేష్, జి.రామకృష్ణ, హజరత్ రెడ్డి, దండే శ్రీనివాసులు, ఎన్జీఓ నాయకులు హజరత్ అలీ, పివిసి కిరణ్, డిప్యూటీ తహసీల్దార్ రమేష్, రవిచంద్ర, వ్యవసాయాధికారి జైనులబ్దిన్ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు, ఎన్‌జిఓ ప్రతినిధికి ఘన సత్కారం



కనిగిరి, మేజర్‌న్యూస్: గాంధీ జయంతి, స్వచ్ఛభారత్ దినోత్సవం ను పురస్కరించుకొని స్థానిక ఎన్‌జిఓ ఉద్యోగుల భవనంలో బుధవారం పారిశుధ్య కార్మికులను, స్వచ్ఛ భారత్, స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలలో పాల్గొని సేవలందించిన గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ప్రతినిధిని ఎమ్.రమేష్ బాబును మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, కమిషనర్ డానియేల్ జోసఫ్ ఆధ్వర్యంలో పురపాలక సంఘం వారు ఘనంగా సత్కరించారు. కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులను సత్కరించేలా కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమని వారి సేవలను కొనియాడారు. పారిశుధ్య పరిరక్షణలో పారిశుధ్య కార్మికుల పాత్ర కీలకమని అన్నారు. కమిషనర్ మాట్లాడుతూ ప్రతిరోజు పట్టణంలో చెత్తాచెదారాలను సేకరిస్తూ పరిశుభ్ర వాతావరణన్ని నెలకొల్పతున్నారన్నారు. అట్టివారిని గౌరవించాల్సిన బాధ్యత తమపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పురపాలక సంఘం మేనేజర్ ప్రసాద్, శానిటరీ ఇన్స్పెక్టర్ నాయబ్ రసూల్, హెల్త్ ఇన్స్పెక్టర్ చెన్నకేశవులు, ఎఈ కోటేశ్వరరావు, జిఎస్ అండ్ జిడికె ఫౌండేషన్ కోఆర్డినేటర్ నవ కుమార్, మెప్మా అధికారిణి రమణమ్మ, శానిటరీ సెక్రటరీలు, మెప్మా సిబ్బంది, పురపాలక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ 155వ జయంతి



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గాంధీ జయంతి ఏ.జి కాలేజీ రోడ్లోని పాత కోర్టు సముదాయము నందు బుధవారం నిర్వహించారు. సముదాయంలో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కుమారి జి వాణి, అదనపు సీనియర్ సివిల్ జడ్జి ఎం పవన్ కుమార్, అదనపు జూనియర్ సివిల్ జడ్జి జి. రుక్మిణి గాంధీ విగ్రహానికి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వినుకోట సత్యప్రసాద్, న్యాయవాదులు ఎన్. నరసింహారావు, జడ్. భాషా, ఆర్ వెంకటేశ్వర్లు, డి భాస్కర్, కె. అవినాష్, కె. శేష్ కుమార్, శ్రీరామ్ మూర్తి, జాకబ్, నాగ మోహని, లంబు సాంబయ్య, చలపతిరావు, వై. నరేష్, నాగయ్య, లేళ్ల శ్రీను, ఫిలిప్, బండి రామ్మూర్తి, మేక శ్యామలాదేవి, రవిబాబు, నటరాజన్ పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీకి నివాళులర్పించిన టీడీపీ శ్రేణులు



కర్లపాలెం, మేజర్‌న్యూస్: మహాత్మ గాంధీ జయంతిని పురస్కరించుకొని కర్లపాలెం ఆర్య వైశ్య కళ్యాణ మండపం వద్ద గల మహాత్మ గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా టీడీపీ శ్రేణులు నివాళులర్పించారు, ఈ కార్యక్రమంలో కర్లపాలెం జెడ్పీటీసీ పిట్ల వేణుగోపాల్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు షేక్ బాజీ, మాజీ యం.పి.టి.సి.(అడ్వకేట్) బెజ్జం వెంకటేశ్వర్లు, నాయకులు అంగలకుదురు ప్రకాశ్ రావు, కుమ్మరికుంట దాసు, పఠాన్ కరిముల్లా ఖాన్, మాజీ కో ఆప్షన్ సభ్యులు భాషా, మాజీ సర్పంచ్ దానియేలు, మాజీ యం.పి.టి.సి కట్టా సుజాత, బాపట్ల నియోజకవర్గం ఐటిడిపి ఉపాధ్యక్షులు ఆట్ల బాల శంకర్ రెడ్డి,శవనం శ్రీనివాస రెడ్డి, సమ్మెట నాగేంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## లక్కవరంలో గాంధీ జయంతి వేడుకలు



తాళ్లూరు, మేజర్‌న్యూస్: సత్యం, అహింస, సత్యాగ్రహం, అనే మూడు ఆయుధాలతో బ్రిటిష్ వారిపై పోరాటం చేసి విజయం సాధించిన గొప్ప యోధుడు గాంధీజీ అని పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి మెడగం వేంకటేశ్వర రెడ్డి అన్నారు. లక్కవరం గ్రామంలో గాంధీ జయంతి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈతరం రేపటితరం గాంధీ గారి జీవన మార్గాన్ని తప్పక అధ్యయనం చేసుకోవాలని తెలియ జేశారు. హనుమా రెడ్డి, పంచాయతీ సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా గాంధీ జయంతి



టంగుటూరు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని టంగుటూరు గ్రామపంచాయతీ కార్యాలయము నందు బుధవారం మహాత్మా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా జరిగినవి. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ బెల్లంజయంత్ బాబు గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బెజవాడ వెంకటేశ్వర్లు, మహిళా నాయకురాలు తోకల భారతి, గ్రామ ఉప సర్పంచ్ మక్కిన కోటేశ్వరరావు, ఇన్చార్జి కార్యదర్శి గోవిందు, ఉపాధి హామీ పథకం ఏపీఓ తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ, లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి వేడుకలు



కందుకూరు, మేజర్‌న్యూస్: కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జాతిపిత మహాత్మా గాంధీ, లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వ హించారు. వారి ఇరువురి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పట్టణ టిడిపి అధ్యక్షుడు దామ మల్లేశ్వరరావు మాట్లాడుతూ అహింసా సత్యాగ్రహాల తోటి స్వాతంత్ర్యం తీసుకు వచ్చిన మహనీయులు మహాత్మా గాంధీయేనని కొనియాడారు. ఆయన చూపించిన బాటలో ప్రతి ఒక్కరూ నడవాలని, దేశం కోసం తమ జీవితాలను త్యాగం చేసిన వ్యక్తి మహాత్మా గాంధీ అన్నారు. అలాంటి వారిని స్మరించు కోవడం మనందరి బాధ్యతని ఆయన తెలిపారు. కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శ్రీను, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ మైనార్టీ అధికారి ప్రతినిధి షేక్ రఫీ, మంచిరాజు మురళీమోహన్, రావులకొల్లు వెంక టేశ్వర్లు,చలంచర్ల రమణమూర్తి, ఆర్యవైశ్య నాయకులు మురారిశెట్టి సుధీర్ కుమార్ కోట కిషోర్, కాకుమాని ప్రవీణ్ కుమార్, మురారిశెట్టి వెంకట సుబ్బారావు, చక్కా వెంకట కేశవరావు,ఇమ్మడిశెట్టి సుబ్బ రాయుడు, ఇస్కాల మధు, కంకణాల వెంకటేశ్వర్లు, మురారిశెట్టి వెంకటేష్, నూకల సుబ్బారావు, కనుమర్లపూడి నరసింహారావు, ఇన్నమూరి శ్రీను, చీదెండ్ల కృష్ణ, కొత్త ప్రసాదు, తదితరులు పాల్గొన్నారు.

# పొలం పిలుస్తుందితో రైతుల సమస్యలు పరిష్కారం



కొమరోలు, మేజర్‌న్యూస్: పొలం పిలుస్తుంది కార్యక్రమం ప్రతివారం మంగళ, బుధవారాలలో నిర్వహించడం ద్వారా రైతుల సమస్యలకు పరిష్కార మార్గం దొరుకుతుందని వ్యవసాయ అధికారి రాజశ్రీ మంగళవారం నాడు బావాపురం, బ్రాహ్మణపల్లి గ్రామాలలో నిర్వహించిన పొలం పిలుస్తుంది కార్యక్రమంలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా రోజుకు రెండు గ్రామాలు చొప్పున వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు, శాస్త్రవేత్తలు, ప్రజాప్రతినిధులు గ్రామాలను సందర్శించి పొలంబాట పంటల సాగుపై చర్చలు నిర్వహించడం, రైతులకు ఆధునిక వ్యవసాయక సాంకేతిక సమాచార పరిజ్ఞానం చేరవేయడం, వ్యవసాయ అనుబంధ శాఖల పథకాలపై అవగాహన కల్పించడం, క్షేత్ర సమస్యలను తక్షణమే పరిష్కార మార్గం సూచించడం కూడా జరుగుతుందని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన శాఖ అధికారి విష్ణు ప్రియ, స్థానిక వ్యవసాయ సహాయకులు శిరీష, నాన్సీ, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# సత్యాగ్రహమే ఆయుధంగా గాంధీజీ పోరాటం




రేపల్లే, మేజర్‌న్యూస్: సత్యాగ్రహమే ఆయుధంగా బ్రిటిష్ వారితో అలుపెరగని పోరాటం చేసి దేశానికి స్వాతంత్ర్యం సంపాదించి పెట్టిన మహాత్ముడు గాంధీజీ అని పట్టణ సీఐ మల్లికార్జున రావు అన్నారు. గాంధీ జయంతి సందర్భంగా బుధవారం పట్టణ పోలీస్ స్టేషన్ ఆవరణంలో ఉన్న గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆ మహనీయుని స్మరించుకుంటూ సీఐ మాట్లాడారు. మోహన్దాస్ కరంచంద్ గాంధీ, గుజరాత్ లోని పోర్బందర్ లో 1869 అక్టోబర్ 2న జన్మించారని చెప్పారు. భారతదేశ స్వాతంత్ర సంగ్రామంలో అహింసాహిత మార్గంలో పోరాడిన మహనీయుడు గాంధీజీ అని కొనియాడారు. స్వాతంత్ర సమరంలో గాంధీజీ ఉప్పు సత్యాగ్రహం, విదేశీ వస్తు బహిష్కరణ, సహాయ నిరాకరణ, క్విట్ ఇండియా లాంటి ఉద్యమాలతో రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన ధీరుడని అన్నారు. కార్యక్రమంలో రూరల్ సీఐ సురేష్ బాబు, ఏఎస్ఐ రాంబాబు, హెడ్ కానిస్టేబుల్ సోము, కృష్ణ, పోతురాజు, పూర్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

# అయ్యవారిపల్లిలో ఘనంగా గాంధీ జయంతి



పామూరు, మేజర్‌న్యూస్: మహాత్మా గాంధీ జయంతి వేడుకలను మండలంలోని అయ్యవారిపల్లి ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అయ్యవారిపల్లి టిడిపి యువ నాయకులు ఐ టీడీపీ నియోజకవర్గ కోఆర్డినేటర్ మార్నేని రామకృష్ణ మాట్లాడుతూ బాపూజీ చూపిన శాంతి బాటలో ప్రతి ఒక్కరు పయనించాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి క్రిష్ణమూర్తి, మాజీ సర్పంచ్ మార్నేని మాలకొండయ్య, తాళ్ళ నాగేశ్వరరావు, చీమలదిన్నె రవీంద్ర బాబు, మన్నం వెంకటేశ్వర్లు, బోడా ఆంజనేయులు, బాసు శ్రీనువాసులు రెడ్డి, కందుల పిచ్చిరెడ్డి, కందుల పెద్దన్న, జింకా మధు, బోడా మహేంద్ర, బోడా రవణయ్య, పత్తిపాటి నరసింహ, పత్తిపాటి నరసింహ, బొచ్చు సత్యనారాయణ, బొచ్చు పెదకొండయ్య, బండారు రాజా, బండారు వెంకయ్య, బాసం మహేష్, రేగలగడ్డ మల్లికార్జున, రేగలగడ్డ లక్ష్మమ్మ, రేగలగడ్డ మస్తానమ్మ, ఎదురూరి గురుసాయి, ఉపాదిహామి ఏపీవో బి.మాల్యాద్రి, టిఏ రవి కుమార్ , సచివాలయం సిబ్బంది వెంకటరత్నం, వినయ్, స్వాతి, మానస, శ్రీవల్లి తదితరులు పాల్గొన్నారు.

# కిట్స్‌లో మహాత్మా గాంధీజీ జయంతి వేడుకలు



మార్కాపురం, మేజర్‌న్యూస్: స్థానిక కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం రోజున కిట్స్ ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ అన్న కృష్ణ చైతన్య ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ పివి అనిల్ కుమార్ పాల్గొని ముందుగా జాతిపిత మహాత్మా గాంధీ పటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. తదనంతరం మాట్లాడుతూ మోహన్ దాస్ కరంచంద్ గాంధీ ఆంగ్లేయుల పాలననుండి భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించిన నాయకులలో అగ్రగణ్యుడు. ప్రజలు అతన్ని మహాత్ముడని, జాతిపిత అని గౌరవిస్తారు. సత్యము, అహింసలు గాంధీ నమ్మే సిద్ధాంత మూలాలు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ వి.కృష్ణారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.రంగనాయకులు, కళాశాల ఏవో బి.ప్రభాకర్, వివిధ విభా గపు అధిపతులు పి.రామ్మోహన్, డాక్టర్ జెవి అనిల్ కుమార్, కే.రాముడు, కే.కిషోర్ బాబు, ప్రసన్న మురళి, జే రమణారెడ్డి, ఏ.అమృతవల్లి, పి.మనోహర్, ఫిజికల్ డైరెక్టర్స్ ఎన్.రంగస్వామి, ఎన్‌విఎస్ఎన్ అంజనీ కుమార్, ఉపాధ్యా య ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

## గాంధీ జయంతి వేడుకలు



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం కొత్త నందాయపాలెం గ్రామ పంచాయతీ కార్యాలయంలో జరిగిన గ్రామ సభలో సర్పంచ్ ఆట్ల వేంకటేశ్వరమ్మ అయ్యప్ప రెడ్డి తో కలిసి పాల్గొని జాతి పిత మహాత్మా గాంధి జయంతి సందర్భంగా వారి చిత్ర పటానికి పూల మాలలు వేసి ఆ సెగ్మెంట్ ఎంపీటీసీ సభ్యులు తాండ్ర నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పంచా యతీ సెక్రటరీ లక్ష్మి, ఐసిడిఎస్ (అంగన్వాడీ) సూపర్వైజర్ సౌజన్య, గ్రామస్తులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

### మహాత్మునికి నివాళులర్పించిన ఆర్యవైశ్య సంఘ నాయకులు



కర్లపాలెం, మేజర్‌న్యూస్:మహాత్మా గాంధీ గారి జయంతి సందర్భంగా కర్లపాలెం ఆర్యవైశ్య కళ్యాణమండపం ప్రాంగణంలో గల మహాత్మా గాంధీ , పొట్టి శ్రీరాములు గారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పి.విజయభాస్కర్ రెడ్డి, వాసవి క్లబ్ అధ్యక్షుడు బొలిశెట్టి రాంబాబు,క్లబ్ మాజీ అధ్యక్షులు కొమ్మూరి మురళీకృష్ణ. పానుగంటి సోమశేఖరరావు,కోడూరు చంద్రశేఖర రావు, కూనం కృష్ణమూర్తి,తూనుగుంట్ల రామ్మోహనరావు ,క్వీన్స్ క్లబ్ అధ్యక్షురాలు ఎన్.అనిత ,ట్రెజరర్ వై వసుంధర, కర్లపాలెం మండల ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు తూనుగుంట్ల వెంకట సుబ్బారావు . ఆర్యవైశ్య సంఘ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గాంధీ జయంతి వేడుకలు



పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలను బుధవారం మండలంలో ఘనంగా జరుపుకున్నారు. దీనిలో భాగంగా మండల కేంద్రంలోని గాంధీ బొమ్మ సెంటర్‌లోని గాంధీ విగ్రహనికి సర్పంచి బడిపాటి ఓబులేసు, ఎస్ఐ సంపత్ కుమార్, ఆర్యవైశ్య సంఘం నాయకులు, గ్రామ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అలాగే మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ అధ్యక్షుడు కందుల వెంకటయ్య ఆధ్యర్యంలో ఎంపీడీవో వి.వసంతరావు నాయక్, ఏఓ మరియదాసు మహాత్మ గాంధీ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్ర మంలో సిపిఐ నాయకులు గురునాథం, గజ్వల్లి భాస్కర్, కొర్లకుంట రఘు, ఆకుల వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీటీసీ ఇదెమ్మ, ఎల్లయ్య, గోవర్ధన్, కోలుకులూరి కుమార్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల డిమాండ్ల సాధనకు సత్యాగ్రహ దీక్ష




రేపల్లే, మేజర్‌న్యూస్: మున్సిపల్ స్కూల్ లో స్కూల్ అసిస్టెంట్లుకు, హెచ్‌ఎంలు గా పదోన్నతి కల్పించాలి యుటిఎఫ్ పట్టణ నాయకులు మారకా శ్రీనివాసరావు డిమాండ్ చేశారు బుధవారం మున్సిపల్ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర కమిటీ మేరకు పట్టణంలో సత్యాగ్రహ దీక్ష చేపట్టారు.ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ మున్సిపల్ ఉపాధ్యాయులకు జిపిఎఫ్.సౌకర్యం అమలు చేయాలనిమున్సిపల్ హైస్కూల్లో పనిచేస్తున్న సెకండ్ గ్రేట్ ఉపాధ్యాయులకు సినీయారిటి ప్రకారం పదోన్నతి కల్పించాలని కోరారు.అప్ గ్రేడ్ స్కూళ్లలో స్కూల్ అసిస్టెంట్ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ రేపల్లె పట్టణ నాయకులు వంగర శ్రీనివాసరావు, డొక్కు శ్రీనివాసరావు, యు మృత్యుంజయరావు, రత్నబాబు, రవిబాబు, తదితరులు దీక్షలో పాల్గొన్నారు. తొలుత మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

## అహింస మార్గంతోనే దేశానికి స్వాతంత్ర్యం



పామూరు, మేజర్‌న్యూస్: జాతిపిత మహాత్మా గాంధీ అహింస మార్గంతోనే దేశానికి స్వాతంత్ర్యం సాధించామని ప్రతి ఒక్కరూ మహాత్ముడిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగినప్పుడే దేశం సర్వోన్నతి చెందుతుందని తెలుగుదేశం పార్టీ పామూరు మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు అన్నారు. జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా బుధవారం పట్టణంలోని నెల్లూరు రోడ్డులో ఉన్న గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా కార్యదర్శి సయ్యద్ అమీర్ బాబు, పువ్వాడి వెంకటేశ్వర్లు (బిల్డర్), మోరుబోయిన హుస్సేన్ రావు యాదవ్, కొండిశెట్టి రమణయ్య, మన్నం రమణయ్య, గుంటుపల్లి నాగభూషణం, షేక్. గౌస్ బాషా, దయండే శివశంకర్, ఆరెకొండ హరిప్రసాద్, షేక్. కాజా రంతుల్లా పాల్గొన్నారు.

## ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: జాతిపిత మహాత్మాగాంధీ అదేవిధంగా మాజీప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలను బుధవారం టీడీపీ ఆధ్వర్యంలో మండలంలోని నల్లమడుగుల గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీజీ, శాస్త్రి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు బొమ్మనబో యిన వెంగయ్య, స్థానిక యస్ఐ ఆర్.సుమన్, నాయ కులు యన్.సి.మాలకొండయ్య, బత్తుల వెంకటాద్రి, కె.వెంకటకొండయ్య, స్థానిక ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు, సచివాలయం సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

## డీఎస్పీ యశ్వంత్‌ను కలిసిన సీఐ



మార్కాపురం, మేజర్ న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నా యుడు కార్యాలయం సెక్యూరిటీ విభాగం అధికారి( డీఎస్పీ) డాక్టర్ టి.యశ్వంత్‌ను గురు వారం తన నివాసంలో సీఐ పి.సుబ్బారావు మర్యా ద పూర్వకంగా కలసి పూల మొక్కను అందజేశారు.

# విజయవంతమైన గ్రామసభలు



కొమరోలు, మేజర్‌న్యూస్: జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని స్వచ్ఛతాహి సేవా కార్యక్రమం, ఎంజిఎన్ఆర్ఇజిఎస్ కింద నిర్వహించిన గ్రామ సభలు మొత్తం కొమరోలు మండలంలోని 14 పంచాయతీలో విజయవంతంగా జరపడం జరిగింది. ఈ సందర్భంగా ఆయా గ్రామపంచాయతీలో గ్రామపం చాయతీ సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ ప్రజలు అధికారులు పాల్గొనడం జరిగింది. జడ్పిటిసి వెంకట్ నాయుడు జాతిపి త మహాత్మా గాంధీకి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం అక్టోబర్ రెండున ఎంజిఎన్ఆర్ఇజి ఎస్ గ్రామసభలు నిర్వహించడం సర్వసాధారణమని అయితే ఈ గ్రామ సభల ద్వారా గత సంవత్సరం ఉపాధి హామీ ద్వారా ఎటువంటి పనులు గుర్తించడం బడ్జెట్టు చూసుకొని రాబోయే సంవత్సరంలో ఎటువంటి పనులు చేపట్టాలి, వాటిలో వ్యవసాయ ఆధారిత పను లను ఏ విధంగా గుర్తించాలి, రైతులకు ఏ విధం గా ఉపయోగపడాలి అన్న పనులను గుర్తించి వాటిని సహకారం చేసుకునే దిశగా ముందుకు నడవడమే ఉద్దేశమని ఆయన అన్నారు. ఏపీఓ మహాలక్ష్మి, వైస్ ఎంపీపీ మౌలాలి, ఎంపీటీసీ సుభాని, తిరుపతి రాజు, స్వచ్ఛభారత్ మండల కోఆర్డినేటర్, పంచాయతీ కార్య దర్శులు, సచివాలయ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది, గ్రామ ప్రజలు, స్వచ్ఛభారత్ కార్మికులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవ ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ



వేటపాలెం, మేజర్‌న్యూస్: దసరా నవరోత్సవాల్లో భాగంగా బుధవారం శ్రీ రాజ్యలక్ష్మి పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం నందు కళ్యాణ మహోత్సవ ఆహ్వాన పత్రికను కమిటీ అధ్యక్షులు శ్రీ పొగడదండ వెంకట సుబ్బారావు, ఉపాధ్యక్షులు సాయని లక్ష్మీనారాయణ, సెక్ర టరీ అందే రవికుమార్, సహా కార్యదర్శి రంగిశెట్టి సాంబ శివరావు, కోశాధికారి పొగడ దండ వెంకటరమణ మరియు ధర్మకర్తల మండలి ఆధ్వర్యంలో విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు అలహరి శేషా రావు, జనార్ధన్ మాట్లాడుతూ మూడవ తేదీ గురువారం నుండి దసరా ఉత్సవాల ప్రారంభం కావడం చేత స్వామి వారికి ఉదయం ఏడు గంటల నుంచి పంచామృత అభిషే కం,విశేష పూజలు జరుగుతాయని, అలాగే ప్రతిరోజు కూడా స్వామి వారికి గరుడ సూర్య ప్రభ, చంద్రప్రభ, శేష, అశ్వ వాహ నాలపై స్వామివారిని కొలువు తీర్చి నాగరోత్సవం నిర్వహిం చబడుతుందని, 12వ తారీకు శనివారం స్వామివారి కల్యాణోత్సవం పారువేట సెమీ పూజ జరుగుతాయని భక్తకోటి విశేషంగా స్వామివారిని దర్శించి తీర్థప్రసాదాలు తీసుకోవాలన్నారు.

## గాంధీజీకి ఘన నివాళి



వేటపాలెం, మేజర్‌న్యూస్: జాతిపిత మహాత్మా గాంధీ జయ ంతి సందర్భంగా వేటపాలెం శాంతినికేతన్ భవనములో, దేశాయిపేట అనాథ వృద్ధ శరణాలయంలో ఘనంగా వేడుకలు జరిపిన శాంతినికేతన్ మహిళా మండలి అధ్యక్షు లు సుశీల ఆధ్వర్యంలో గాంధీజీ చిత్రపటానికి పూలమా లలు వేసి ఘనమైన నివాళులు అర్పించడం జరిగింది. స్వాతంత్ర్యం తెచ్చిన మహనీయులు వారు హింసను వదిలి అహింస మార్గంలో నడవాలని దారి చూపిన గొప్ప దేశ స్వాతంత్ర నాయకుడు గాంధీజీ వారు తెలియజేశారు. తదు పరి అనాథ శరణాలయంలో వృద్ధులకు పండ్లు, రొట్టెలు భోజనం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో అనాథ వృద్ధ శరణాలయం నిర్వాహకులు మల్లేశ్వర రావు, శాంతినికేతన్ మహిళా మండలి అధ్యక్షులు గుమ్మడి సుశీల, వేటపాలెం జడ్పిటిసి మండల బండ్ల తిరుమలా దేవి, వేట పాలెం పట్టబద్ధులు సంఘము అధ్యక్షులు ప్రతి వెంకట సుబ్బారావు, నీలకంఠాపురం అనాథ వృద్ధాశ్రమము నిర్వాహ కులు సత్రం మల్లేశ్వర రావు, గుత్తి విశ్వేశ్వర రావు, సజ్జ జోగేశ్వరరావు, బండ్ల విజయ, రేణుకా, వాసు మొదలగు వారు పాల్గొన్నారు.

## కదిరి బాబురావు విద్యాసంస్థలలో జాతిపిత జయంతి వేడుకలు



సి.యస్.పురం, మేజర్‌న్యూస్: మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా మండలంలోని కదిరిబాబురావు విద్యాసంస్థలలో జాతిపిత గాంధీజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా గాంధీ చిత్రపటానికి ఉద్యానవన, వ్యవసాయ కళాశాలల డీన్స్ డాక్టర్ పి.వీరన్నగౌడ్, డాక్టర్ రఘుపతి, సిబ్బంది పులమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అహింసా మార్గాన్ని అనుసరించి సత్యాగ్రహాన్ని ఆయుధంగా ఉపయోగించి బ్రిటీషు పాలకులపై పోరాటంచేసి కోట్లాదిమంది భారతీయులకు స్వేచ్ఛా, స్వాతంత్ర్యం సాధించిన మహనీయులు జాతిపిత మహాత్మా గాంధీ అని నేటియువత గాంధీ చూపించిన సన్మార్గంలో పయనించి దేశాభివృద్ధికి కృషిచేయాలని అన్నారు. కళాశాల ఆఫీసు వ్యవహారాల ఇంచార్జి ప్రొఫెసర్ సుస్మిత అధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో డీన్స్ డాక్టర్ వీరన్నగౌడ్, రఘుపతి, అధ్యాపక సిబ్బంది, బోధనాసిబ్బంది, విద్యాసంస్థల సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## మహాత్మునికి ఘన నివాళి



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో మహాత్మ గాంధీ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించారు. నెహ్రూ యూత్ అధ్యక్షులు బేదుదూరి పుల్లయ్య ఆధ్వర్యంలో తర్లుపాడు ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మొదటిగా మహాత్మ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో యునానిని ఆఫీసర్ సుష్మా ప్రియదర్శిని, ఫార్మసి ఆఫీసర్ రవి కుమార్, రిటైర్డ్ తహ సీల్దార్ ఏం.రామయ్య, కోఆప్షన్ అక్బర్ వలి, టిడిపి నాయకులు ఈర్ల వెంకటయ్య, జాన్ బనియన్, ఎస్‌యంసి చైర్మన్ రాజా రామ్ రెడ్డి, బీజేపీ మండల అధ్యక్షులు గాయం లక్ష్మిరెడ్డి, జనసేన మండల అధ్యక్షులు చేతుల శ్రీనివాసు లు, జనసేన మండల ఉపాధ్యక్షులు సూరే సువర్ణ, జనసేన నాయకులు రత్న కుమార్, వాసవి వనిత క్లబ్ సభ్యులు కృష్ణవేణి, రత్తమ్మ, లక్ష్మి, సాయిబాబా భక్త మండలి, మాదాల కోటేశ్వరరావు, రామకృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## రోగులకు బ్రెడ్, పాలు పంపిణీ



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలలో ముస్లిం మైనారిటీ పరిరక్షణ హక్కుల సమితి అధ్యక్షులు పూల బాబు ఆధ్వర్యంలో గాంధీ జయంతి పురస్కరించుకుని రోగులకు బ్రెడ్లు, పాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మైనారిటీ పరిరక్షణ హక్కుల సమితి అధ్యక్షులు పూల బాబు మాట్లాడుతూ గాంధీ జయంతి సందర్భంగా పేదలైన వారికి బ్రెడ్లు, పాలు పంపిణీ చేయడం తనకు చాలా ఆనందంగా ఉందని తమ హక్కుల సమితి ద్వారా అనేక సేవ కార్యక్రమాలు నిర్వహించటం జరుగు తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పూల బాబు, అబ్దుల్ కరీం, మహబూబ్ బాషా, నూర్‌బాషా, యూనిస్ బాషా, లాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## అద్దేపల్లిలో జాతిపిత మహాత్మగాంధీ జయంతి



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: జాతిపిత మహాత్మా గాంధీ జయంతి కార్యక్రమంలో భాగంగా అద్దేపల్లి రామనామ క్షేత్రం వద్ద ఉన్న గాంధీజి విగ్రహానికి పలువురు ఖద్దరు మాలలు వేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు.స్వతంత్ర పోరాటంలో గాంధీ పాత్రను బాల,బాలికలకు,పాల్గొన్న గ్రామప్రజలు వివరించారు. ఈ కార్యక్రమంలో బాలిశెట్టి.శ్రీనివాసరావు, మధ్దుల వెంకటేశ్వరరావు, చీదేళ్ళ రాజేష్,అద్దేపల్లి శ్రీనివాసరావు, కాలేపల్లి శ్రీనివాసరావు,మద్దు ల గోవింద రాజులు,పసుపులేటి శివరామప్రసాదు, కొన్నిపాటి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## బతుకమ్మకు పసుపు కుంకుమలతో అలంకరణ



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని అనుమల్లిపేటశ్రీ మహా లక్ష్మమ్మ అమ్మ చెట్టు మందిరం వద్ద బతకమ్మ ఉత్సవాల నిర్వహణ నిమిత్తం బుధవారం శ్రీ మహాలక్ష్మమ్మ చెట్టు వద్ద పసుపు కుంకుమలతో శ్రీ మహాలక్ష్మి తల్లిని అలంకరింప చేయుట ప్రారంభిం చారు. కార్యక్రమంలో మహిళా విభాగం అధ్యక్షురాలు రాజ్యలక్ష్మి, అనంతలక్ష్మి, కోటేశ్వరమ్మ భారతి, దుడ్డు ధనలక్ష్మి, జవ్వాజి లక్ష్మీ, మద్ది రాధా, కోడూరి రాజే శ్వరి, మల్లేశ్వరి, పోలిశెట్టి వంశీ, పార్వతి, పేర్ల సువర్చల, మాజేటి సిస్టర్స్ పాల్గొన్నారు.

## మహాత్మునికి నివాళి



రాచర్ల, మేజర్‌న్యూస్: మండలంలోని చినగానిపల్లె గ్రామంలో జడ్పీటిసి సభ్యులు పగడాల దేవి - శ్రీరంగం ఆధ్వర్యంలో వారి నివాస గృహంలో గాంధీ జయంతి సందర్భంగా జాతిపిత మహాత్మా గాంధీ గారి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు పగడాల రమేష్, గోతం నారాయణ, రంగస్వామి దేవస్థానం చైర్మన్ కన్నసాని బుజ్జి, ఎంపీటీసీ సభ్యుడు నందం రవి, మాజీ సర్పంచ్ ముత్యాల మధు, ముత్యాల సుబ్బారావు, వైఎస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు అవగాహన కల్పించడమే గ్రామ సభల యొక్క లక్ష్యం

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం మరియు స్వచ్ఛతహి సేవా కార్యక్రమము ముగింపు ఈ రెండు కార్యక్రమాలు గాంధీ జయంతి రోజున నిర్వహించడం హర్షనీయమని టిడిపి నాయకుడు, మరియు జడ్పిటిసి సభ్యులు నర్రా సుబ్బయ్య ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి తొలుత జాతిపిత మహాత్మా గాంధీ మరియు స్వాతంత్ర ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన భారతదేశ మాజీ ప్రధానమంత్రి లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటాలకు పూల దండలు వేసి నివాళులర్పించారు వారు దేశానికి చేసిన సేవలను గుర్తు చేశారు. ఈ సందర్భంగా సుబ్బయ్య మాట్లాడుతూ స్వచ్ఛతహి సేవా కార్యక్రమాలు 15 రోజులు జరుపుకున్నామని అధికారులు రాజకీయ నాయకులు కలిసి గ్రామాలలో ఉన్న పారిశుద్ధ్యం, చెత్త చెదారం తొలగించ డంలో తోడ్పడ్డారని గ్రామాలు పరిశుభ్రంగా ఉంచుకోటంలో విజయవంతం సాధించామన్నారు. మన టిడిపి ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు దాటిన ప్పటికీ ఇప్పటికీ ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు చేపట్టార ని ఆయన చెప్పారు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు



ఈ 100 రోజుల్లోనే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ జీవో రద్దు చేసి రైతుల కళ్ళల్లో ఆనందం చూసామ న్నారు. నిరుద్యోగులను రూపుమాపేందుకు రాష్ట్రవ్యాప్తంగా 16434 మెగా డీఎస్సీ పోస్టులు భర్తీ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా వృద్ధులకు నాలుగు వేల రూపా యల పింఛన్ ఇచ్చి న ఘనత కూటమి ప్రభుత్వం దే అన్నారు. ఈ కార్యక్రమానికి ఎంపీటీసీ నాజర్ ఖాన్ అధ్యక్షత వహించగా కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కట్టా పోలేరమ్మ, ఉప సర్పంచ్ మార్కండే యులు, ఏపీవో జయచంద్ర కుమార్, కార్యదర్శి ప్రసాద్, టిడిపి నాయకులు నాయుడు గోపి, పీతా సాయిబాబు, ఖాదర్ బాబు, కన్నా మీరయ్య, కన్నా శ్రీనివాసరావు, నాయుడు వెంకటేశ్వరరావు, పంచాయితీ సెంబర్లు, సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బాలాజీని సన్మానించిన టీడీపీ నాయకులు




ముండ్లమూరు, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర టూరిజం డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ నూకసాని బాలాజీని మండల టిడిపి నాయకులు సన్మానించారు. మండల టిడిపి అధ్యక్షులు కూరపాటి శ్రీను, శంకరపురం సర్పంచ్ కూరపాటి శ్రీను, మాజీ యంపిపి కోడిగా మస్తాన్, మాజీ జడ్‌పిటిసి వరగని పౌల్, మాజీ సర్పంచ్ పిచ్చి రెడ్డి, కొర్రపాటి బుచ్చిబాబు, మండలంలోని రేషన్ షాప్ డీలర్‌లు బాలాజీని పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానించారు. భవిష్యత్తులో బాలాజీ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు.

## ప్రతిఒక్కరూ గాంధీజీ అడుగుజాడల్లో నడవాలి: ఎస్ఐ నాగరాజు



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: ప్రతి ఒక్కరు గాంధీజీ అడుగు జాడల్లో నడవాలని ముండ్లమూరు ఎస్ఐ వై.నాగరాజు అన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్లో గాంధీ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ అహింసతో కఠినమైన లక్ష్యంను అయిన చెడించవచ్చునని నిరూపించి, వలసవాదులు చెర నుండి అఖండ భారతవనికి వుముక్తి కల్పించి ప్రపంచానికి నూతన పోరాట ఒరవడి నేర్పినది జాతి పిత మహాత్మ గాంధీ అని ఎస్ఐ నాగరాజు అన్నారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నా రు.

## శ్రీ ప్రసన్న కాలభైరవ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కె.బిట్రగుంట గ్రామ హైవే సమీపంలో ఉన్న శ్రీ ప్రసన్న కాలభైరవ స్వామి వారి దేవస్థానంలో బుధవారం మహాలయ అమావాస్య సందర్భంగా స్వామివారికి విశేష పూజా కార్యక్రమాలు ఉదయం 10 గంటల నుంచి నిర్వహించినట్లు ఆలయ అర్చకులు తెలిపారు. అయితే పూజలకు వచ్చిన భక్తులందరికి ఒంగోలు నివాసి కానపురపు చిరంజీవి అతని సతీమణి నాగ శిరీష అన్నదాన కార్యక్రమం చేపట్టారు.

## ప్రోటోకాల్ పాటించని పంచాయితీ కార్యదర్శి బాలకృష్ణ




తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని సీతానగులవరం గ్రామ పంచాయితీ కార్యదర్శి బాలకృష్ణ గ్రామ సభకు సర్పంచ్ టి.ఆంజనేయులుకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా గ్రామ సభ నిర్వహించారని సర్పంచ్ ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ సభ నిర్వహించేటప్పుడు గ్రామ ప్రథమ పౌరుడు అయిన సర్పంచ్ తప్పనిసరి అని పంచాయితీ కార్యదర్శి బాలకృష్ణ తెలియకపోగా నిర్లక్ష్యం వహించటంపై సర్పంచ్ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు ఉన్నత అధికారులు స్పందించి పంచాయతీ కార్యదర్శిపై తగు చర్యలు తీసుకోవాలని సర్పంచ్ ఆంజనేయులు కోరారు.

# నూతన మద్యం పాలసీ విధానాన్ని రద్దు చేయాలి

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తెచ్చిన నూతన మద్యం పాలసీ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ స్థానిక బస్టాండ్ సెంటర్లో ఉన్న గాంధీ విగ్రహానికి ఐద్వా మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఐద్వా మండల కార్యదర్శి నెరుసుల మాలతి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తెస్తున్న మద్యం పాలసీ నూతన విధానాన్ని రద్దు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం మద్యం షాపులను ప్రభుత్వం నిర్వహించేదని ఆమె పేర్కొన్నారు. కొత్త ప్రభుత్వం వచ్చి నూతన మద్యం పాలసీ విధానాన్ని తీసుకురావడం ప్రైవేటు వ్యక్తులకు టెండర్ల ద్వారా లైసెన్స్ ఇవ్వడం జరుగుతుందన్నారు. దీనివల్ల మహిళలపై హింస దాడులు మరింత పెరిగే అవకాశం ఉందని ఆమె అన్నారు. గుడి బడి నివాస ప్రాంతాల దగ్గర్లో మద్యం షాపులను నిర్వహించకూడదని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వారంలో ఒకరోజు డ్రైడే గా అమలు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. మద్యం షాపుల లైసెన్స్ ల ద్వారానే రాష్ట్ర ప్రభుత్వానికి 2000 కోట్ల రూపాయల ఆదాయ వనరుగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకులు కే.బుజ్జి, మేఘన, శృతి, జేవీవీ జిల్లా నాయకులు కోదాటి కోటేశ్వరరావు, సిఐటియు జిల్లా కార్యదర్శి బంకా సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



# ఐదేళ్లు సర్వీసు పూర్తి చేసుకున్న ఉద్యోగులు

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: ఐదు సంవత్సరాలు నేటితో పూర్తి చేసుకున్న గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులకు డెమొక్రటిక్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు షేక్ షరీఫ్ వెల్లడించారు. బుధవారం తనను కలిసిన విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఈ ఐదు సంవత్సరాలలో ఎన్నో ఒడిదుడుకులు ఉన్నప్పటికీ గ్రామస్థాయిలో ప్రజలకు ప్రతి పద అందేలాగా ఉద్యోగులు పనిచేసే ఎల్లప్పుడు ప్రజల మధ్యలోనే ఉండి ప్రజలకు బొమ్మ వద్దకు నిరంతరం సేవలు అందిస్తూ కోవిడ్ సమయంలో గానీ వరదల సమయంలో గానీ తన వంతు కృషిచేసిన ఘనత గ్రామ వాడు సచివాలయ ఉద్యోగులే అని షరీఫ్ వెల్లడించారు. ఈ గ్రామ వార్డు సచివాలయం ఉద్యోగులు మిగతా ప్రభుత్వ ఉద్యోగులు అందరూ జాయినింగ్ తేదీ నుంచి ప్రొఫెషన్ కాలానికి నేషనల్ ఇంక్రిమెంట్ పొందిన సచివాలయం ఉద్యోగులు మాత్రమే నోషనల్ ఇంక్రిమెంట్‌కి నోచుకుని అభాగ్యులు అంతేగాక ఇంతవరకు వారికి ప్రొఫెషనల్ డిక్లరేషన్ చేయలేదని జిల్లా అధ్యక్షులు షేక్ షరీఫ్ వెల్లడించారు.




## విస్తృతంగా వాహన తనిఖీలు

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని పెద్ద దోర్నాల నటరాజు సెంటర్‌లో జిల్లా ఎస్పీ కిషోర్ ఆదేశాలతో మంగళవారం దోర్నాల ఎస్సై మహేష్ ఆధ్వర్యంలో సాయంత్రం 5 గంటల నుంచి 8 గంటల వరకూ అన్ని ప్రాంతాల్లోనూ ఏకకాలంలో విస్తృతంగా వాహనాల తనిఖీలు చేపట్టారు.అక్రమ రవాణాదారుల గుండెల్లో రైళ్ళు పరిగెత్తేగా పోలీస్ మార్క్‌ను మంగళవారం సాయంత్రం చూపించారు. జిల్లా ఎస్పీ కిషోర్ ఆదేశాలతో హెూంగార్డు వరకూ అందరూ సాయంత్రం 5 గంటల నుంచి 8 గంటల వరకూ అన్ని ప్రాంతాల్లోనూ ఏకకాలంలో విస్తృతంగా వాహనాల తనిఖీలు చేపట్టారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. మత్తుపదార్థాలు, అతి వేగంగా ప్రయాణించే ద్విచక్ర వాహనదారులను, శబ్ద కాలుష్యాన్ని సృష్టించే ద్విచక్ర వాహనాల సైలెన్సర్లను కలిగి ఉండాలని. హెల్మెట్ ఖచ్చితంగా ధరించాలని సూచించారు. డ్రైవింగ్ లైసెన్సు, ఇన్సూ రెన్సు, వాహనాలకు సంబంధించిన రికార్డులను క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. ద్విచక్ర వాహనా లపై త్రిబుల్ డ్రైవింగ్ చేయవద్దని మైనర్లకు తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వవద్దని పరిమితికి మించిన వేగంతో వెళ్ళవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# దోపిడి సమాజ నిర్మూలనే సీపీఎం లక్ష్యం

దర్శి, మేజర్‌న్యూస్: సిపియం దర్శి సందువారిపాలెం శాఖ మహాసభకి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా నాయకులు కంకణాల ఆంజనేయులు మాట్లాడుతూ దోపిడి సమాజ నిర్మూలన కోసమే సిపియం పోరాడుతుందని అంతిమ లక్ష్యం కోసం పార్టీ సభ్యులు ఎన్ని ఆటుపోట్లు వచ్చిన ప్రజల కోసం కష్టపడి పని చేయడం అభినందనీయమని ఆయన అన్నారు. బుధవారం దరిశి సుందరయ్య భవనంలో గోగు వెంకయ్య అధ్యక్షత వహించగా దరిశి సిపియం వ్యవస్థాపక నాయకులు సందు వెంకటేశ్వరరావు శ్రీనివాస థియేటర్ వద్ద జెండా ఆవిష్కరణ చేశారు. ముందుగా ఇటీవల మరణించిన కామ్రేడ్ సీతారాం ఏచూరి, బెంగాల్ ముఖ్యమంత్రి బుద్ధదేవ్ భట్టాచార్యలకు సంతాపం ప్రకటించి సభ్యులు మౌనం పాటించారు. సందువారి పాలెం శాఖ కార్యదర్శిగా ఉప్పునారాయణ, మహిళా శాఖ కార్యదర్శిగా తాండవ లక్ష్మిలను సభ్యులందరూ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారన్నారు. ఈ సమావేశానికి సిపియం నాయకులు రంగానాయకులు, కె.వి.పిచ్చయ్య, గర్నిపూడి జాన్ సామ్యేల్, అంజిబాబు, రామ్ కోటిరెడ్డి, ఆదినారాయణ, రంగమ్మ, పద్మావతి, రమాదేవి పాల్గొన్నారు.



## ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని పెద్ద దోర్నాల నటరాజ్ సెంటర్లో మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా దోర్నాలలోని స్థానిక మహాత్మా గాంధీ విగ్రహానికి మేజర్ పంచాయతీ సర్పంచ్ చిత్తూరి హారిక పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల వైఎస్ఆర్సిపి కన్వీనర్ గంట వెంకట రమణారెడ్డి, గుమ్మ ఎల్లేష్, రమణయ్య, ప్రజాప్రతినిధులు, వైస్సార్సీపీనాయకులు పాల్గొన్నారు.

## జంకెను పరామర్శించిన ఆదిమూలపు, అన్నా



మార్కాపురం, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు మార్కాపురం మాజీ శాసనసభ్యులు జంకే వెంకట రెడ్డి ఇటీవల అనారోగ్యంతో హైదరాబాద్‌లో చికిత్స పొంది మార్కాపురంలోని నివాసములో విశ్రాంతి తీసుకుంటున్న జంకే వెంకట రెడ్డిని మాజీ మంత్రి, కొండెపి నియోజకవర్గ సమన్వయకర్త, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పిఏసి మెంబర్ డాక్టర్ ఆదిమూలపు సురేష్, గిద్దలూరు మాజీ శాసనసభ్యులు మార్కాపురం నియోజకవర్గ సమన్వయ కర్త అన్నా రాంబాబు పరామర్శించారు. ఈ సందర్భంగా జంకె ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.

## గాంధీ, బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని పెద్ద దోర్నాల పోలీస్ స్టేషన్లో మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వారి చిత్రపటాలకు ఎస్ఐ మహేష్, వారి సిబ్బంది పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ వి.రమణారెడ్డి, రైటర్ మోహన్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రైవేటు మద్యం షాపులకు 9 వరకు దరఖాస్తులు ఆహ్వానం



గిద్దలూరు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నూతన మద్యం విధానంలో భాగంగా ఏర్పాటు చేయబోతున్న ప్రైవేటు మద్యం షాపులకు ఈ నెల 1 నుండి 9వ తేది వరకు దరఖాస్తులు ఆహ్వానించడం జరుగుతుంది. దీనిలో భాగంగా గిద్దలూరు ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో 13 షాపులకు అనుమతుల కొరకు దరఖాస్తులను ఆహ్వానించబడుతున్నది. ఆసక్తి గలవారు ఈ ప్రైవేటు మద్యం షాపులకు దరఖాస్తు చేసుకోవచ్చు. ఒక్కొక్క దరఖాస్తుకి రెండు లక్షల రూపాయలు చొప్పున తిరిగి చెల్లించబడని దరఖాస్తు రుసుమును చెల్లించి దరఖాస్తు చేసుకోవచ్చును. ప్రతి దరఖాస్తుకి రెండు లక్షల రూపాయలను డిడి లేదా చలానా రూపంలో దీన్ని చెల్లించాల్సి ఉంటుంది. ఒకరు ఎన్ని దరఖాస్తులైనా ఎన్ని షాపులకైనా దరఖాస్తు చేసుకోవచ్చు తేదీ 9వ తారీకు సాయంత్రం ఐదు గంటల వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. ఈనెల 11న దరఖాస్తుదారులలో ఒకరిని జిల్లా కేంద్రంలోని కలెక్టర్ సమక్షంలో జరిగే ఎంపిక ప్రక్రియలో డ్రా తీసి ఎంపిక చేయడం జరుగుతుంది. ఎంపికైన వారు ఈ నెల 12 నుండి షాపులను ప్రారంభించవలసి ఉంటుంది. ఈ షాపులో ప్రారంభానికి ముందు ఎంపికైనటువంటి దరఖాస్తుదారు వారి షాపు లైసెన్స్ ఫీజులో ఆరవ వంతును చెల్లించి షాపును నిర్వహించుకోవచ్చునని ఆసక్తి గలవారు దరఖాస్తు చేసుకోవాలని తెలియజేశారు.

## గ్రామాల ప్రగతిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

### - గ్రామసభలో సర్పంచ్ పువ్వాడి జయమ్మ



పామూరు, మేజర్‌న్యూస్: టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే గ్రామాల ప్రగతిపై ప్రత్యేక దృష్టి సారించిందని వీరభద్రాపురం సర్పంచ్ పువ్వాడి జయమ్మ అన్నారు. బుధవారం మండలంలోని వీరభద్రాపురం పంచాయతీ కార్యాలయంలో 2025-2026 సంవత్సరానికి పనులు గుర్తింపు కొరకు ప్రారంభ గ్రామసభ నిర్వహించారు. ఉపాధి హామీ పథకంలో చేసే వివిధ రకాల పనుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ పథకం ఏపీఓ బి.మాల్యాద్రి, గ్రామ యూనిట్ ఇంచార్జ్ గొడుగులూరి కిరణ్, గ్రామ కమిటీ అధ్యక్షులు పూనాటి వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి జానీ, టెక్నికల్ అసిస్టెంట్ తేజ, మాల్యాద్రి పుల్లయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ బాధ్యత



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: వాతావరణంలో కాలుష్యాన్ని నివారించి సకాలంలో వర్షాలు పడేవిధంగా పర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలని యస్ఐ సుమన్, మండల టీడీపీ అధ్యక్షుడు బొమ్మనబోయిన వెంగయ్య, పలువురు నాయకులు అన్నారు. బుధవారం గాంధీ జయంతి సందర్భంగా మండలంలోని నల్లమడుగుల గ్రామంలో పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా పలురకాల మొక్కలు నాటిన అనంతరం మాట్లాడుతూ మొక్కలు పెంచడం వలన గ్రామాలు అందంగా ఉండి ప్రజలు ఆరోగ్యవంతంగా ఉంటారని మొక్కలు పెంచడం సంరక్షించడం ప్రతిఒక్కరి బాధ్యతగా గుర్తించి తమ ఇంటి పరిసరాలలో రహదారుల వెంబడి మొక్కలునాటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లక్ష్యానికి కృషిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# వరద ముంపు ప్రభావిత ప్రాంతాలలో అధికారులు క్షేత్రస్థాయి పరిశీలనకు వెళ్లాలి: కలెక్టర్



బాపట్ల మేజర్ న్యూస్: వరద విపత్తులో చిక్కుకున్న గ్రామాలలోని బాధితులకు తప్పనిసరిగా నష్టపరిహారం అందేలా అధికారులు పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. నష్టపరిహారం పంపిణీపై ఆయా శాఖల జిల్లా అధికారులతో బుధవారం స్థానిక కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుంచి ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు.జలదిగ్బంధంలో చిక్కుకున్న ఆయా గ్రామాలలోని అర్హులైన బాధితులకు పరిహారం తప్పనిసరిగా చేరాలని కలెక్టర్ తెలిపారు. ఆధార్ కార్డులు అనుసంధానం లేని వాటిని పునః పరిశీలించాలన్నారు. సర్వే అనంతరం సాంకేతిక సమస్యలతో కొందరికి పరిహారం అందక పోవడంపై ఆరా తీశారు. కొల్లూరు బట్టిప్రోలు రేపల్లె మండలాలలోని 24 గ్రామాలు వరద విపత్తునకు గురయ్యాయన్నారు. నీట మునిగిన గృహాలన్నిటికీ ప్రభుత్వం పరిహారం ప్రకటించిందన్నారు. బ్యాంక్ ఖాతాలు, ఆధార్ కార్డుల అనుసంధానం లేక అర్హులైన వారికి నగదు చేరలేదన్నారు. కారణాలపై పరిశీలించాలని, క్షేత్రస్థాయిలో విచారణ జరిపి బాధితులకు మేలు చేయాలని ఆదేశించారు. వంట పాత్రల కొరకు ప్రభుత్వం నగదు ఇచ్చిందన్నారు. నష్టపోయిన గృహాలకు పరిహారం అందాలన్నారు. పంట నష్టం వాటిల్లిన రైతులందరికీ పరిహారం వచ్చేలా చూడాలన్నారు. అర్హులైన వారు ఎట్టి పరిస్థితుల్లో నష్టపోరాదన్నారు. అనర్హులను పరిహారం జాబితాలో చేరిస్తే సహించే ప్రసక్తి లేదన్నారు. పరిహారం రాలేదని ఇప్పటికే ఫిర్యాదులు అందాయని, వాటిని నిశితంగా పరిశీలించి కారణాలపై నివేదిక పంపాలన్నారు. 400 మందికి పరిహార అందకపోవడంపై ఆరా తీశారు. సదరు బాధిత కుటుంబాలకు ఎందుకు పరిహారం రాలేదో పరిశీలించాలన్నారు. సంబంధిత అధికారులు గురువారం క్షేత్ర స్థాయి పరిశీలనకు వెళ్లాలన్నారు. జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# భారత జాతిపిత మహాత్మాగాంధీ జయంతి వేడుకలు



మార్టూరు, మేజర్‌న్యూస్: మండల తహశీల్దార్ కార్యాలయం వద్ద బాపట్ల జిల్లా పార్లమెంటు నియోజకవర్గం అధ్యక్షులు నలమాల తిరుపతిరావు ఆధ్వర్యంలో భారత జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి (ఎన్డీఏ కూటమి) బిజెపి పార్టీ మార్టూరు మండల అధ్యక్షుడు ఆర్వపల్లి నాగ హర గోపాల్ చేతుల మీదుగా పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. అహింస, సత్యాగ్రహ సిద్ధాంతాలు అనుసరిస్తూ దేశ ప్రజలందరిని ఏకతాటిపై నడిపి అఖండ భారతదేశానికి స్వతంత్రాన్ని అందించిన గాంధీని ఆదర్శంగా తీసుకోవాలి అని చెప్పారు. విగ్రహానికి పక్కన మోడీ పిలుపుమేరకు అమ్మ గానుగ మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో గోనుగుంట్ల వెంకట సుబ్బారావు చేబ్రోలు రామాంజనేయులు, పందిళ్ళ నాగర్జున యాదవ్, ఉప్పు వెంకట గురవయ్య, శానంపూడి సురేష్, మంజుల బాబు, ఘట్టం శ్రీకాంత్ బాణావత్, సాలోమోన్ నాయక్, ఉప్పు గురవయ్య, ఎన్.రాణి శ్రీనివాసరావు, సాతులు రవి, జల్లి కోటేశ్వరావు, కొమర ఏడుకొండలు, ఉప్పలపాటి అచ్యుత రామరాజు తదితరులు పాల్గొన్నారు.

## విద్యావేత్త అంజిరెడ్డి సేవలు నిరుపమానం



ఒంగోలు, మేజర్‌న్యూస్ : విద్యావేత్త బూచి అంజిరెడ్డి విద్యారంగానికి చేసిన సేవలు నిరుపమానమని అసోసియేషన్ ప్రైవేట్ లెక్చరర్స్ అండ్ టీచర్స్ ప్రతినిధులు పేర్కొన్నారు. బిఏ అండ్ కెఆర్ విద్యాసంస్థల పూర్వ చైర్మన్ బూచి అంజిరెడ్డి వర్ధంతి సభ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ఒంగోలు బాలాజీ నగర్‌లోని బిఏ కేఆర్ డిగ్రీ కళాశాలలో జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో విద్యావేత్త, న్యాయవాది డాక్టర్ నూకతోటి రవికుమార్ పాల్గొని ప్రసంగిస్తూ ప్రకాశం జిల్లా విద్యారంగా ఉన్నతిలో అంజిరెడ్డి బిఏకేఆర్ విద్యాసంస్థల ద్వారా చేసిన సేవలు చరితార్ధమైనవని అన్నారు. కార్యక్రమంలో కాలేజ్ ప్రిన్సిపాల్ టి.శ్రీనివాసరావు, అసోసియేషన్ ప్రతినిధులు బ్రహ్మయ్య, జాన్ సామ్యూల్, సాల్మన్, కస్తుర్తి చిరంజీవి, సాయి రాజేష్, బి.నటరాజ్ మహేశ్వరచారి, ఎస్, కిషోర్ పాల్గొన్నారు.

## 'ముప్పూరి'కి ఎమ్మెల్యే బి. ఎన్. ఘన నివాళులు



చీమకుర్తి, మేజర్‌న్యూస్: చీమకుర్తి టిడిపి సీనియర్ నాయకులు ముప్పూరి సుబ్బారావు (66) అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన భౌతిక కాయాన్ని సంతనూతలపాడు ఎమ్మెల్యే బి.ఎన్.విజయ్‌కుమార్ సందర్శించి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, సంతాపాన్ని తెలియజేశారు. ముప్పూరి సుబ్బారావు మృతి పార్టీకి తీరని లోటు అన్నారు. ఆయన కుటుంబానికి పార్టీ ఎల్లప్పుడూ సహాయ సహకారాలు ఉంటాయన్నారు. ఎమ్మెల్యే వెంట టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## పంచాయతీ కార్యాలయంలో గాంధి, శాస్త్రి జయంతి వేడుకలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: బుధవారం మండల కేంద్రమైన సిఎస్ పురం పంచాయతీ కార్యాలయంలో జాతిపిత మహాత్మాగాంధీ, మాజీప్రధాన మంత్రి లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ,శాస్త్రి చిత్రపటాలకు పులమాలవేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్య్రం సాధించడంలో గాంధీజీ పోరాటం స్ఫూర్తిదాయకమని గాంధీజీ కలలుగన్న గ్రామస్వరాజ్యానికి దేశాభివృద్ధికి ప్రతిఒక్కరు కృషిచేయాలని అన్నారు. అదేవిధంగా మాజీప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి ప్రధానమంత్రిగా అనేక సంస్కరణలు తీసుకువచ్చి జైజవాన్ జైకిసాన్ అని ప్రజలకు అవగాహన కల్పించి శత్రుదేశాలపై పోరాటం చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీరాంపద్మావతి,ఉపసర్పంచ్ పి.నరసయ్య, మండల బిజెపి అధ్యక్షుడు ఇండ్ల వెంకటసత్యం, వార్డు మెంబర్ రుసుంపాను, జె.లక్ష్మీదేవి, కోటిరెడ్డి, పలువురు స్థానికులు పాల్గొన్నారు.

**బల్లికురవలో...**



మండలంలోని వివిధ గ్రామాలలో ఏపిఒ రమాదేవి ఆధ్వర్యంలో గురువారం గాంధీ జయంతి సందర్భంగా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఉప్పమాగులూరు, వైదన, కొప్పెరపాడు, యస్ ఎల్ గుడిపాడు,కొప్పెరపాలెం గ్రామాలతో పాటు వివిధ గ్రామాల్లో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ గ్రామ గ్రామ సభలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ పంచాయతీ కార్యదర్శులు,సచివాలయం సిబ్బందితో పాటు సర్పంచ్ లు గ్రామ నాయకులు పాల్గొన్నారు.